

ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 28.0
కనిష్ఠం : 15.0

ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌లో..

» మంత్రి కొలుసుకు 21 ర్యాంకు
» కలెక్టర్‌కు 10 - జేసీకీ 12వ ర్యాంకులు



ఏలూరు,డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, జిల్లా అధికారులు తమ వద్దకు వచ్చిన ఫైళ్ల పరిష్కారంలో వేగంగా చొరవ చూపాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఈ-ఫైలింగ్ విధానంపై పర్యవేక్షణ జరుపుతూ కొద్దికాలంగా మంత్రులకు ర్యాంకులు ఇస్తుండగా, ఈసారి ఐఏఎస్‌ల వంతు వచ్చింది. గత ఐదు నెలలు కాలంలో ఈ-ఫైలింగ్ పరిష్కారంలో సత్తా చాటిన వారికి సీఎం చంద్రబాబు బుధవారం ర్యాంకింగ్‌లు ప్రకటించారు. జిల్లాకు చెందిన రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి 21వ ర్యాంకు లభించింది. ఈయన గత జూలై 15 నుంచి ఈ నెల 9వ తేదీ వరకు తన వద్దకు అర్జీలను సగటున 8 రోజుల 18 గంటల 32 నిమిషాల్లో పరిష్కరించారు. ఓపెనింగ్ బ్యాలెన్స్ 10 ఫైళ్లతో మొదలైన మంత్రి కొలుసుకు 312 ఫైళ్లు రాగా, మొత్తం కలుపుకుని 321 ఫైళ్లను క్లియరెన్స్ ఇచ్చారు. ఆయనకు మంత్రులున్న 25 జాబితాలో 21వ స్థానం దక్కింది. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మిగిలిన కలెక్టర్లతో పోల్చితే మెరుగైన ర్యాంకే కొట్టేశారు. ఈ ఏడాది జూలై నుంచి ఈ నెల 9వ తేదీ వరకు ఆమె 1,029 ఫైళ్లను వేగంగా క్లియర్ చేశారు. ఓపెనింగ్ బ్యాలెన్స్ 48తో ప్రారంభమైన ఫైళ్లను ఆమె సగటున ఒకరోజు 14 గంటల18 నిమి షాల వ్యవధిలో క్లియరెన్స్ చేస్తున్నట్టు లెక్క తేల్చారు. నెల క్రితం జేసీగా బాధ్యతలు చేపట్టిన ఎంజే అభిషేక్ గౌడకు 12వ ర్యాంకును సాధించారు. ఈయన 498 ఫైళ్లను ఒకరోజు 23 గంటల 38 నిమిషాల వ్యవధిలో క్లియర్ చేస్తున్నారు.



పీవోకు వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

గిరిజన సమస్యల పరిష్కారానికి చర్యలు : పీవో

బుట్టాయగూడెం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): వివిధ సమస్యలపై గిరిజనుల నుంచి ప్రతివారం గ్రీవెన్స్‌లో అందుతున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు కేఆర్‌పురం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ కె.రాములు నాయక్ తెలిపారు. ఐటీడీఏలో బుధవారం జరిగిన గిరిజన దర్బార్‌లో సమస్యలపై పలువురు గిరిజనులు పీవోకు వినతిపత్రాలను అందజేశారు. వేలేరుపాడు మండలం మేడేపల్లి శబరి విడివికె సభ్యులు గ్రూపు ద్వారా తయారు చేస్తున్న విస్తరాకులు, వివిధ రకాల ప్లేట్లను ఆయనకు చూపించారు. గ్రూపు బలోపేతానికి చేయూత నివ్వాలని కోరారు. గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు అందించి కృషి చేస్తానని పీవో హామీ ఇచ్చారు.

నేరము-శిక్ష



అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యులైన ముగ్గురిని ద్వారకా తిరుమల పోలీసులు బుధవారం ఇలా రోడ్డుపై నడిపించు కుంటూ తీసుకెళ్లి కోర్టులో హాజరు పరిచారు.

ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) బుధవారం ప్రారంభమయ్యాయి. ఏలూరు సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ పాఠశాల కేంద్రంలో ఉదయం, మధ్యాహ్నం మొత్తం 350 మంది అభ్యర్థులకు 37 మంది గైర్హాజరయ్యారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించారు.



పరీక్షా సమయం..

■ లోపలి పేజీలో..

రూ.వంద చెల్లిస్తే..!

వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్



వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లకు లైన్ క్లియర్ అయ్యింది. కుటుంబ సభ్యుల మధ్య భాగాల పంపిణీ ఒప్పందాల రిజిస్ట్రేషన్ రుసుంలో సమూల మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు జీవో 478 ద్వారా పలు మార్గ దర్శకాలను విడుదల చేసింది.

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

» తల్లిదండ్రుల ఆస్తుల పంపకాలకు లైన్‌క్లియర్..చార్జీల భారం తగ్గింపు
» చాన్నాళ్లు విభజించుకోని వారికి ప్రయోజనం

ఒకప్పుడు ఆస్తి విలువపై ఒక శాతం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు రూపేణ కనీసం రూ.10 వేలు కట్టేవారు. తాజాగా నిర్ణయంతో ఈ భారం నుంచి ఉప శమనం లభించనట్లే. జిల్లా వ్యాప్తంగా 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. అయితే దీనికి సంబంధించి ఇప్పటి వరకు ఒక్క రిజిస్ట్రేషన్ కూడా జరగలేదని అధికారులు చెబుతున్నారు. వారసత్వంతో వచ్చిన ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువ రూ.10 లక్షలు లోపు ఉంటే స్టాంప్ డ్యూటీగా రూ.100 చెల్లిస్తే సరిపోతుంది. రూ.10 లక్షల పైన ఆస్తి విలువ ఉంటే రూ.వెయ్యి చెల్లించాల్సి ఉంటుంది. అదీ వ్యవసాయ భూమికి మాత్రమే వర్తిస్తుంది. తమ ఆస్తులకు వీలునామా రాయకుండా కుటుంబ పెద్ద మరణిస్తే ఆయన ఆస్తుల్ని భార్య, పిల్లలు భాగాలు పంపిణీ చేసుకుంటారు. ఇలాంటి వ్యవహారాలకు ప్రస్తుత ఉత్తర్వులు వర్తించనున్నాయి.

ఇకపై శరవేగంగా రిజిస్ట్రేషన్లు

కుటుంబ సభ్యుల మధ్య వాటాల పంపిణీకి ప్రభుత్వం వెసులుబాటు కల్పించడంతో వారసత్వ భూముల రిజిస్ట్రేషన్లు ఊపందుకోనున్నాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతులు వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఆటో మ్యుటేషన్ జరగనుంది. వారికి పట్టాదారు పాస్ పుస్తకాలతో పూర్తి హక్కులు వస్తాయి. చాలా కాలం నుంచి వ్యవసాయ భూములను వారసత్వంగా వచ్చిన వాటికి రిజిస్ట్రేషన్ల ద్వారా విభజన జరగలేదు. పార్టియేషన్ దస్తావేజులకు వారు పంచుకున్న ఆస్తుల విభజన బట్టి వివిధ రకాలుగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ల చార్జీలు చెల్లించేవారు. ప్రస్తుతం జీవో 478 ప్రకారం వారసత్వ భూములను పార్టియేషన్ దస్తావేజులుగా రిజిస్ట్రేషన్ చేయడానికి ఆ జీవోకు లోబడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

అధికారులకు మార్గదర్శకాలు

వ్యవసాయ ఆస్తులకు సంబంధించిన పత్రాలను నమోదు చేసేటప్పుడు అనుసరించాల్సిన విధి విధానాలను స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఇటీవల విడుదల చేసింది. రెవెన్యూశాఖ నిర్వహించే వెబ్‌ల్యాండ్ ఎలక్ట్రానిక్ రికార్డుల్లోని పట్టాదార్ కాలమ్‌లో పత్రం సమర్పించిన నాటికి పొందిన ఎన్‌కంబరెన్స్ (ఈసీ) సర్టిఫికెట్‌లో క్లయిమ్‌దారుడుగా రిజిస్ట్రేషన్ చేయించే వారి పేరు ప్రతిబింబించకపోతే వ్యవసాయ ఆస్తుల రిజిస్ట్రేషన్‌ను పరిగణనలోకి తీసుకోకూడదు. భూముల రీ సర్వే పూర్తయిన ప్రాంతాల్లో లేదా భూ హక్కుపత్రాలు జారీ చేసిన ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు ఎల్‌పీఎం నెంబర్లు ఆధారంగా మాత్రమే రిజిస్ట్రేషన్లు - మిగతా 10వ పేజీలో



పోలీసులతో మాజీ ఎమ్మెల్యే కొఠారు వాగ్వాదం

మాజీ ఎమ్మెల్యే కొఠారు గృహ నిర్బంధం

పెదవేగి/దెందులూరు, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి):పెదవేగి మండలం కొండలరావుపాలెంలోని కొఠారు అబ్బయ్యచౌదరి ఇంటి వద్ద బుధవారం ఉద్రిక్తత నెలకొంది. భారీగా చేరుకున్న పోలీసులు ఆయనను బయటకు వెళ్లకుండా గృహ నిర్బంధం చేశారు. దీంతో పోలీసులు, వైసీపీ శ్రేణుల మధ్య వాగ్వాదం జరిగింది. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ముగింపు సమావేశం దెందులూరులో బుధవారం ఉదయం 9.30 గంటలకు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఇదే సమయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరులో మండలస్థాయి అధికారుల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. టీడీపీ- వైసీపీ శ్రేణులు ఒకరికొకరు ఎదురుపడితే ఘర్షణ జరిగే అవకాశం ఉందని పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యగా కొఠారును గృహ నిర్బంధం చేశారు. బుధవారం ఉదయం 7 గంటలకు ఇంటి నుంచి బయలుదేరిన కొఠారును బయటకు రాకుండా అడ్డుకున్నారు. కొఠారు, వైసీపీ శ్రేణులు పోలీసులతో వాగ్వాదానికి దిగగా కోటి సంతకాల సేకరణ ముగింపు కార్యక్రమం దెందులూరులో కాకుండా వేరేచోట నిర్వహించుకుంటే అనుమతిస్తామని స్పష్టం చేశారు. దీంతో ఆ కార్యక్రమాన్ని దెందులూరు మండలం వేగవరంలో నిర్వహిస్తామని వైసీపీ శ్రేణులు చెప్పడంతో కొఠారును ఉదయం 11 గంటలకు గృహ నిర్బంధం నుంచి విడుదల చేయడంతో ఉద్రిక్తతకు తెరపడింది. అనంతరం కోటి సంతకాల సేకరణ ముగింపు కార్యక్రమం అబ్బయ్య చౌదరి ఆధ్వర్యంలో వేగవరంలో నిర్వహించారు. అక్కడ నుంచి ఏలూరులోని వైసీపీ కార్యాలయానికి చేరుకుని 52 వేల సంతకాల ప్రతులను కొఠారు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డీవీఆర్‌కే చౌదరి, జడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం, మండల వైసీపీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని పార్టీ జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరావుకు అందజేశారు.

లోపం ఎక్కడ ఉంది..?

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

» ఆశ్రమ, వసతి గృహాల్లో బాలికలకు రక్షణ కరువు.. వరుస ఘటనలతో తల్లిదండ్రుల్లో ఆందోళన



సరస్వతి నిలయాలు.. వసతి గృహాల్లోను బాలికలకు రక్షణ కరువవుతోంది. కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా మరికొందరి విషయంలో అవాంఛనీయ ఘటనలు వెలుగు చూస్తున్నాయి. దీంతో వసతి గృహాల్లో విద్యార్థినుల రక్షణపై తల్లిదండ్రుల్లో భయాందోళన నెలకొంది. అధికార యంత్రాంగం సీరియస్‌గా తీసుకోకపోవడం వలనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. నెలరోజుల కిందట జిల్లాలో ఓ హాస్టల్ విద్యార్థిని ఆత్మహత్మకు పాల్పడగా తాజాగా జీలుగుమిల్లి మండలం అంకన్నగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బాలిక గర్భం దాల్చిన విషయాన్ని ఆలస్యంగా గుర్తించారు. దగ్గర బంధువే ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్టు వెలుగులోకి వచ్చింది. వెనుకబడిన, గిరిజన కుటుంబాల నుంచి బాలికలు ఇప్పుడిప్పుడే జనజీవన స్రవంతిలోకి వచ్చి చదువుకుంటుంటే ఇలాంటి ఘటనలతో వారి భవితవ్యం నీరు గారుతోంది. ఆశ్రమ, గురుకుల, ఇతర వసతి గృహాలను కలెక్టర్, ఇతర అధికారులు తనిఖీలు చేస్తున్నా బాలికలకు రక్షణ కరువు అవుతోంది. ఎక్కడ లోపం జరుగుతుందో తెలియడం లేదు. ఐటీడీఏ పరిధిలో గిరిజన బాలికలకు జీలుగుమిల్లి మండలంలో 2, బుట్టాయగూడెం 2, వేలేరుపాడులో 1 చొప్పున ఉన్నత విద్యాభ్యాసం చేయడానికి ఆశ్రమ పాఠశాలలున్నాయి. అన్ని వసతులున్న పాఠశాలలుగా ఇవి నడుస్తున్నాయి. ఐటీడీఏ పీవో, డిప్యూటీ డైరెక్టర్, ఏటీడబ్ల్యూవోలు నెలనెలా తనిఖీలు చేయాల్సి ఉంది. ఇవి అసలు జరుగుతున్నాయా? లేదా నివేదికలను వార్డెన్లు, ఇతర సిబ్బంది వెళ్లి సమర్పించి వస్తున్నారా ?అన్న అనుమానాలకు బలం చేకూరుస్తోంది. ఆశ్రమ పాఠశాలల్లో పురుష సిబ్బంది, వార్డెన్లను మార్చి అంతా మహిళలతో నిర్వహిస్తున్నా బాలికల రక్షణ విషయంలో వార్డెన్లు, సహాయ అధికారులు ఏ చర్యలు తీసుకుంటున్నారన్న ప్రశ్న వస్తోంది.

కౌమారంపై అవగాహన ఎక్కడ ?

కౌమారదశలో గుడ్,బ్యాడ్ టచ్‌లపై అవగాహన కార్యక్రమాలు ఆశ్రమ పాఠశాలల్లో నిర్వహిస్తున్న బాలికలకు అర్థం కావడం లేదా? వారికి వివరించి చెప్పడం లేదా? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వివిధ దశల్లో వ్యక్తిగత శుభ్రతపై నాపికిన్స్, ఇతర ఆరోగ్య జాగ్రత్తలపైన పర్యవేక్షణ లేకపోవడం ఇలాంటి అసాంఘిక ఘటనలు వెలుగులోకి రావడం లేదు. ప్రతీ ఒక్కరి ఆర్యోగంపై శ్రద్ధ చూపాల్సిన బాధ్యత వార్డెన్లదే. మరోవైపు ఆరోగ్య పరీక్షలు సకాలంలో జరగాల్సి ఉంటుంది. ఇవి జరుగుతున్నాయంటే అనుమానమే. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం బాలికల ఆశ్రమ పాఠశాలలపై నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి బాలికలకు రక్షణ కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

అసభ్యకరంగా ప్రవర్తించిన

ఉపాధ్యాయుడి అరెస్ట్

భీమవరం క్రైం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం గొల్లవానితిప్ప జడ్పీ హైస్కూల్ లెక్కల ఉపాధ్యాయుడు సుధీర్‌బాబుపై కేసు నమోదైంది. రూరల్ ఎస్‌ఐ వీర్రాజు తెలిపిన వివరాలివి.. గునుపూడికి చెందిన సుధీర్ తమ పిల్లలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుడికి ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హెచ్‌ఎం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి సుధీర్ బాబును బుధవారం అరెస్ట్ చేసినట్టు రూరల్ ఎస్‌ఐ వీర్రాజు తెలిపారు.

మార్పు కోసం..!

» సారా రహిత జిల్లా లక్ష్యంగా అడుగులు.. తయారీ, విక్రయదారులకు ఉపాధి అవకాశాలు
» నేడు 57 గ్రామాలకు జంగారెడ్డిగూడెంలో రుణమేళా

జంగారెడ్డిగూడెం రూరల్, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి):రాష్ట్రాన్ని సారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాల నేది ప్రభుత్వం లక్ష్యం. దీనికనుగుణంగా ఏలూరు జిల్లాపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. సారా తయారీ, విక్రయదారుల కుటుంబ పోషణ, ఉపాధి కోసం అండగా నిలవనుంది. నవోదయం-2.0లో భాగంగా 'మార్పు' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిని అమలు చేయడం ద్వారా వారిలో మార్పు తేవాలని ప్రభుత్వ, అధికార యంత్రాంగం భావిస్తున్నారు. కేసులు పెట్టి జైళ్లకు పంపడం కన్నా వారిలో మార్పు తీసుకొచ్చి ప్రత్యామ్నాయ ఉపాధిని చూపడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.

నేడు ప్రత్యేక శిబిరం

జంగారెడ్డిగూడెం, పోలవరం ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ కార్యాలయ పరిధిలోని సారా రహిత గ్రామాలుగా గుర్తించిన సుమారు 57 గ్రామాలకు చెందిన వారిని గుర్తించి వారికి జంగారెడ్డిగూడెం ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం రుణ మేళాకు సంబంధించి ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు సారా తయారీ, విక్రయాల ద్వారా కుటుంబ పోషణ జరుపుకున్న వారికి తమ కుటుంబాల పోషణకు వివిధ చిన్నపాటి వ్యాపారాలు పెట్టుకునేందుకు సుమారు రూ.2లక్షల వరకు రుణం ఇవ్వనున్నారు. గతంలో నవోదయం మొదటి విడత కార్యక్రమంలో సారా రహిత గ్రామాలను ఏర్పర్చడంలో మంచి ఫలితాలు వచ్చాయి. ప్రస్తుతం నవోదయం 2.0లో భాగంగా మార్పు కార్యక్రమం ద్వారా మరిన్ని సారా రహిత గ్రామాలుగా గుర్తించి ప్రత్యామ్నాయ ఉపాధి కోసం వారికి చేయూతనందిం చనున్నారు. సారా కాయడం, అమ్మడం ద్వారా జీవనోపాధిని పొందిన వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం వారికి వేరే ఉపాధిని కల్పించడం ద్వారా వారిలో మార్పును సాధించగలిగారు. ఏజెన్సీలోను సారాను అరికట్టగలిగారు. నవోదయం-2.0లో సారా తయారీ కేంద్రాలు, వాటి సామర్థత, రవాణా వంటి వాటిపై ఏ, బీ, సీ గ్రేడులుగా విభజించి చర్యలు తీసుకున్నారు. 'ఏ' కేటగిరి కింద సారా తయారీ, ఇతర ప్రాంతాలకు సరపరా చేయడం వస్తుంది. 'బీ' కేటగిరిలో సారా తయారీ, అక్కడే విక్రయాలు, 'సీ' కేటగిరి కింద కేవలం విక్రయాలు మాత్రమే వస్తుంది. జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ కార్యాలయం పరిధిలో జంగారెడ్డిగూడెం, కుక్కునూ రు, జీలుగుమిల్లి, వేలేరు పాడు మండలాలు, పోల వరం ఎక్సైజ్ శాఖ కార్యాలయం పరిధిలో - మిగతా 10వ పేజీలో



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీలత

లింగపాలెంలో 'నవోదయం' 2.0

లింగపాలెం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలలో సారా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత అన్నారు. లింగపాలెంలో బుధవారం చింతలపూడి నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళలతో నవోదయం2.0 కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీలత, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అసిస్టెంట్ కమిషనర్ కేవీఎన్ ప్రభుకుమార్ తదితర అధికారులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో నారా తయారీ, విక్రయాలతో జీవనాన్ని కొనసాగించేవారు ఆ పనులను మానుకోవాలన్నారు. జిల్లాలో నవోదయం2.0 కార్యక్రమం ద్వారా ఎంపికైన వారికి ముఖ్యంగా మహిళలకు ప్రత్యామ్నాయంగా ఉపాధి మార్గం కల్పించేలా చర్యలు చేపట్టామన్నారు. నియోజకవర్గంలో గుర్తించిన 42 కుటుంబాలకు ఉపాధి కల్పించనున్నట్టు తెలిపారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండురంగారావు, ఎక్సైజ్ సీఐ పి.అశోక్, ఎక్సైజ్ ఎస్ఐలు అబ్దుల్‌ఖలీల్, జగ్గారావు, ఎంపీడీవో కే వాణి, డీఆర్‌డీఏ ఏపీడీ అనిత, వివిధ శాఖలకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీఐతో పారదర్శకత

డీఎంహెచ్‌వో డాక్టర్ పీజే అమృతం

ఏలూరు అర్బన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల వివరాలు, నిధుల వినియోగం, అధికారుల నిర్ణయాల పారదర్శకత, పథకాల అమలు స్థితి, తదితర విషయాలను ఆర్టీఐ ద్వారా పొందడానికి అవకాశం ఉందని డీఎంహెచ్‌వో డాక్టర్ పీజే అమృతం వివరించారు. సమాచారహక్కు చట్టం అమలుపై బుధవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. డీఐవో డాక్టర్ శోభ, కార్యాలయ ఏవో డాక్టర్ గంగా భవాని, డెమో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

13న ఆక్వా సదస్సు

కైకలూరు,డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): అమెరికా సుంకాల విధింపుతో ఆక్వా రంగం పెద్ద ఎత్తున నష్టపోయిందని, నివారణ చర్యలపై చర్చించేందుకు ఈ నెల 13వ తేదీన ఆక్వా సదస్సును నిర్వహిస్తున్నట్టు జిల్లా సీపీఎం కార్యదర్శి ఎ.రవి, కైకలూరు ఆక్వా రైతు బొడ్డు నోబుల్ తెలిపారు. ఈ మేరకు కైకలూరులో బుధవారం ఆక్వా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి ఎం.మహంకాళరావు, రైతు సంఘ నాయకులు వీరవల్లి భాస్కరరావు, గద్దె అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవన ప్రమాణాలను పెంచుతాం : కలెక్టర్



ఏలూరుటూటౌన్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి):పట్టణ పేదల జీవన ప్రమాణస్థాయిని పెంచేందుకు మెప్మా కృషి చేస్తున్నట్టు కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. కలెక్టరేట్‌లో 2024 - 25 వార్షిక నివేదికను కలెక్టర్ విడుదల చేశారు. ఒక కుటుంబం-ఒక వ్యాపారవేత్త అనే అంశంతో మెప్మా పని చేస్తూ మహిళలకు ఆర్థిక సహకారం, శిక్షణ, నైపుణ్యాల అభివృద్ధికి చేయూత ఇస్తున్నట్టు తెలిపారు. మెప్మా పీడీ మాధవి, సమన్వయకర్త మహాలక్ష్మి, ఎం.రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

సహించం!

» హెచ్‌ఎంలపై జూనియర్ల పెత్తనమా?
» ఇన్‌చార్జి డీవైఈవో, ఎంఈవోల నియామకాలపై అభ్యంతరాలు
» డీఈవో వద్ద ప్రధానోపాధ్యాయుల సంఘం పంచాయితీ

ఏలూరు అర్బన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తాత్కాలిక కాలానికి నియమితులైన డీవైఈవో, ఎంఈవోలు పాఠశాలల తనిఖీలు, ఎంక్వయిరీ లు, పర్యవేక్షణ పేరిట ప్రధానోపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడంపై ఏపీ హెచ్‌ఎంల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.మురళీకృష్ణ, రవీంద్రలతోపాటు మరికొందరు ఎంఈవోలు డీఈవో వెంకటలక్ష్మమ్మకు ఫిర్యాదు చేశారు. దీనిపై డీఈవో బుధవారం నిర్వహించిన వెబెక్స్ సమావేశంలో వివాదాన్ని సర్దుబాటు చేసే ప్రయత్నం చేశారు. మండలంలో విధులు నిర్వర్తించే ఎంఈవోలిద్దరూ సమానమేని, అందరినీ సమన్వయపర్చుకుని పని చేయాలని స్పష్టతనిచ్చారు.

జూనియర్ల పెత్తనాన్ని సహించబోం..

జిల్లాలో ఎంఈవో వెకెన్సీలున్న కొన్ని మండలాలకు ప్రభుత్వ నిబంధనల మేరకు గవర్నమెంట్ మేనేజ్‌మెంట్‌లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ కేడర్ ఉపాధ్యాయులను ఇన్‌చార్జి ఎంఈవో-1లుగా డీఈవో సిఫారసుల మేరకు కాకినాడ ఆర్జేడీ కొద్దిరోజుల క్రితం నియమించారు. ఇదేకోవలో కొన్ని నెలల క్రితమే డీవైఈవో నియామకం జరిగింది. జిల్లాలోని ఐదు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి ఎనిమిది మంది స్కూల్ అసిస్టెంట్లను ఎంఈవో-1లుగా ఆయా మండలాలకు నియమించారు. వీరంతా సంబంధిత కేడర్‌లో ఒకటి, రెండేళ్ల సర్వీసు ఉన్నవారే. రెగ్యులర్ ఎంఈవోలు నియమితులయ్యే వరకు లేదా ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులిచ్చేవరకు ఇన్‌చార్జి ఎంఈవోలుగా వీరు కొనసాగుతారు. వీరిలో కొందరు హైస్కూళ్లకు వెళ్లి సర్వీసులో 20 ఏళ్ల సీనియర్లయిన జడ్పీ మేనేజ్‌మెంట్ హెచ్‌ఎంలపై జులుం ప్రదర్శిస్తున్నా రన్నది ప్రధాన అభియోగం. మరోవైపు పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు మార్చి 10వ తేదీ వరకు సెలవురోజుల్లో సహా అన్ని హైస్కూళ్లలో నిర్వహిస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రత్యేక తరగతులకు సంబంధిత సబ్జెక్టుల్లో టీచర్ల కొరతకు ఇన్‌చార్జి ఎంఈవో-1ల నియామకాలే కారణమని హెచ్‌ఎంల సంఘం నాయకులు డీఈవో దృష్టికి తీసుకెళ్లారు. వారానికి మూడురోజులు ఇన్‌చార్జి ఎంఈవోగా, మిగతా మూడు రోజులు సంబంధిత హైస్కూలులోనే పాఠాలు బోధించేలా వీరికి జాబ్‌చార్టు నిర్దేశించినా, ఎవరూ మూడురోజులు టీచరుగా స్కూలుకు వెళ్లడానికి ఇష్టపడడం లేదు.

డీవైఈవో నియామకం పైనా...

వ్యాయామ విద్య (బీపీఈడీ) అర్హతలున్న గవర్నమెంట్ మేనేజ్‌మెంట్ హైస్కూలు హెచ్‌ఎంను ఇన్‌చార్జి ఉపవిద్యాశాఖాధికారిగా నియమించడాన్నీ హెచ్‌ఎంల సంఘం నాయకులు వ్యతిరేకిస్తున్నారు. నిబంధనల ప్రకారం బీఈడీ అర్హతలున్న వారినే విద్యాశాఖాధికారులుగా నియమించాలి. దీనిని ఉల్లంఘించి జోన్-2 పరిధిలో ఏడుగురు సీనియర్ హెచ్‌ఎంలున్నప్పటికీ వారిని పక్కనపెట్టి బీపీఈడీ అర్హతలున్న హెచ్‌ఎంకు ఇన్‌చార్జి డీవైఈవో అధికారాలను ఎలా కట్టబెట్టారని డీఈవోను సంఘ నాయకులు ప్రశ్నించారు. జిల్లా నుంచి కాకినాడ ఆర్జేడీకి కేవలం ఒక్కరి పేరుతోనే ప్రతిపాదనలు పంపడం, ఆ మేరకు నియమించడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. వాస్తవానికి జోన్-2లో ఇద్దరు సీనియర్ హెచ్‌ఎంలు డీవైఈవో నియామకానికి ఆసక్తి చూపుతూ విల్లింగ్ లెటర్లు ఇచ్చినా వాటిని తుంగలోకి తొక్కడంపై అభ్యంతరం తెలిపారు.

● ఈ వివాదంపై డీఈవోను వివరణ కోరగా 'విద్యాశాఖ డైరెక్టరేట్ నుంచి వచ్చిన ఆదేశాలనే అమలు చేస్తున్నాం. అన్ని నియామకాలు నిబంధనలకు లోబడి జరిగాయి. ఎక్కడైనా హెచ్‌ఎంలు ఇబ్బందులు పడుతుంటే వాటిని పరిశీలించి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం' అని తెలిపారు.



రేలంగి బ్యాంక్‌లో విధులు నిర్వహిస్తున్న సుష్మానాయుడు... తండ్రి శ్రీనివాసరావుతో..

ఒకే ఏడాదిలో ఐదు బ్యాంకు ఉద్యోగాలు

బీటెక్ చదివి బ్యాంకు ఉద్యోగాలకు ప్రిపరేషన్..

యువతకు ఆదర్శం సుష్మానాయుడు

జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలనే ఆశయంతో పాటు దాన్ని సాధించడం కోసం లక్ష్యం ఉంటే విజయం పెద్ద కష్టమైన విషయం కాదని ఆమె నిరూపించింది.. బీటెక్ చదివి ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన ఆమె తన ఆలోచన మార్చుకుంది.. రూట్ మార్చి బ్యాంక్ కొలువులపై దృష్టి పెట్టింది.. ఒకటి కాదు రెండు కాదు.. ఒకే ఏడాది ఐదు జాతీయ బ్యాంకుల్లో కొలువులు సాధించింది. ప్రస్తుతం ఇరగవరం మండలం రేలంగి యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సుష్మానాయుడు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది.

బీటెక్ చదివి బ్యాంకు కొలువులో..

బీటెక్ చదివిన సుష్మానాయుడు అందరూ ఆలోచించినట్టుగానే మంచి ఉద్యోగం సాధించాలని అమెరికా పయనమైంది. అయితే అక్కడ ఆరు నెలలు మాత్రమే ఉండగలిగింది. ట్రంప్ నిర్ణయాలు వల్ల విసుగుచెందిన సుష్మా మరలా స్వదేశానికి వచ్చి స్థిరపడాలని గట్టిగా సంకల్పించుకుంది. ఇంటికి వచ్చేసింది. బ్యాంకు పరీక్షలకు ప్రిపేరైంది. పరీక్షల్లో సత్తా చాటి ఉద్యోగాలు సొంతం చేసుకుంది. జనరల్ కేటగిరికి చెందినప్పటికి లక్షల మందిలో పోటీ పడి ఒకేసారి ఐదు ఉద్యోగాలు సాధించింది. సుష్మానాయుడు స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం దుళ్ల గ్రామం. తండ్రి తోకల శ్రీనివాసరావు ఉపసర్పంచ్‌గా పనిచేస్తున్నారు.నర్సరీ నుంచి పదో తరగతి వరకు కడియం శ్రీషిర్డిసాయి స్కూల్లో చదివారు. ఇంటర్ రాజమండ్రి తిరుమలలో చదివింది. తర్వాత శ్రీనగర్ ఎన్ఐటీలో సీటు వచ్చినా సురక్షిత ప్రాంతం కాదని తండ్రి పంపించలేదు. కంచి యూనివర్శిటీలో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. స్నేహితులు అమెరికా వెళ్లారని ఎంఎస్ కోసం అమెరికా వెళ్లింది. ఐదారు సంవత్సరాలు నుంచి ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్న వారిని చూసి విసుకు చెంది కొన్ని నెలలుకే స్వదేశానికి వచ్చేసింది.

తొలిప్రయత్నంలోనే ఉద్యోగం

సుష్మా తొలిప్రయత్నంలోనే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజరు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్, ఇండియన్ బ్యాంకు ఆఫీసు అసిస్టెంట్ ఉద్యోగాలకు ఎంపికైంది.ఒకేసారి మూడి ఉద్యోగాలు సాధించింది. తిరుపతి సమీపంలోని రైల్వే కోడూరు గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజరుగా బాధ్యతలు చేపట్టింది. నెల రోజులకే యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్కేల్-1 ఆఫీసర్ అసిస్టెంట్ మేనేజర్‌గా ఎంపికయ్యారు. దీంతో గ్రామీణ బ్యాంకు ఉద్యోగానికి రాజీనామా చేసి రేలంగిలో చేరారు. ఈలోగా ఇండియన్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్‌గా ఎంపికైనట్లు ఉత్తర్వులు వచ్చాయి.

- తణుకు (ఆంధ్రజ్యోతి)

కోచింగ్ లేకుండానే..

పోటీ పరీక్షలు అంటే చాలా హడావుడి ఉంటుంది. కోచింగ్ సెంటర్లు, లక్షల్లో ఫీజులు చెల్లించి మరీ చదువుతుంటారు. కాని సుష్మ ఇంటివద్దనే ఉండి ఆన్‌లైన్‌లో సమాచారం సేకరించి రేయింబవళ్లు కష్టపడి చదివింది. బ్యాంకులకు సంబంధించి మాక్ టెస్టులు రాయడంతో పరీక్షలకు సంబంధించిన తగిన వేగం అందుకుని తన లక్ష్యం సాధించింది.తెలుగు, ఆంగ్ల దినపత్రికలు చదవడం కూడా చాలా ఉపయోగపడిందని ఆమె చెప్పింది.



పోటీలో విజయం సాధించిన ఎస్పీ ఎలెవన్ టీమ్‌కు కప్పు అందజేస్తున్న ఎస్పీ నయీం అస్మి

ఉత్సాహంగా పోలీసు క్రికెట్

భీమవరం క్రైం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి):ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా పోలీసు విభాగం ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, ఐక్యతను పెం పొందించే లక్ష్యంతో నిర్వహించిన పోలీస్ క్రికెట్ లీగ్ పోటీలు ఘనంగా ముగిశాయి. భీమవరం డీఎన్నార్ కళాశాల మైదానంలో బుధవారం నిర్వహించిన పోటీలు పోలీసుల్లో ఉత్సాహాన్ని నింపాయి. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆధ్వర్యంలోని ఎస్పీ ఎలెవన్ టీమ్, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ టీంపై విజయం సాధించి విజేతగా నిలిచింది. ఎస్పీ మాట్లాడుతూ ఇలాంటి క్రీడా కార్యక్రమాలు సిబ్బందిలో ఒత్తిడిని తగ్గించి ఉత్సాహాన్నిస్తాయి.ప్రజలకు మరింత సమర్థవంతమైన, స్నేహ పూర్వకమైన సేవలందించేందుకు దోహద పడతాయన్నారు. సిబ్బందిలో ఆరోగ్య అవగాహన పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి.భీమారావు, నరసాపురం డీఎస్పీ శ్రీవేద, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్మ్‌డ్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కె.వెంకట్రావు, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ జి.కాళీచరణ్, రూరల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెం సీఐ ఆదిప్రసాద్, పెనుగొండ సీఐ విజయ్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా టెట్



ఏలూరులో పరీక్ష రాసేందుకు వచ్చిన అభ్యర్థులను చెక్ చేస్తున్న సిబ్బంది

భీమవరం రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) ఉపాధ్యాయ అర్హత పరీక్ష అయిన ఏపీ టెట్ మొదటి రోజు బుధవారం ప్రశాంతంగా జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాలో 8 పరీక్షా కేంద్రాల్లో రెండు సెషన్లుగా పరీక్ష నిర్వహించారు. ఉదయం సెషన్‌లో 540 మందికి 494 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం 289 మందికి 268 మంది పరీక్ష రాశారు. రెండు సెషన్లకు 829 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 762 మంది రాశారు. 67 మంది గైర్హాజరయ్యారు. 91.92 శాతం పరీక్ష రాశారు. స్పెషల్ స్క్వాడ్‌గా డీఈవో నారాయణ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఏ విధమైన మాల్ ప్రాక్టీస్‌లు నమోదు కాలేదని తెలిపారు.

భీమవరం విష్ణు కాలేజీలోని టెట్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురం కేంద్రాల్లోని 8 సెంటర్లలో 12,985 మంది అభ్యర్థులు టెట్ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. 10వ తేదీ నుంచి ఈ నెల 21వ తేదీ వరకు టెట్ ఎగ్జామ్స్ జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, టాయిలెట్స్, మెడికల్ క్యాంపులు, చుట్టుపక్కల శానిటేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 21 వరకు 12,985 మంది అభ్యర్థులు జిల్లాలో ఏర్పాటు చేసిన 8 సెంటర్స్‌లో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఎడ్యుకేషన్, పోలీసు, రెవెన్యూ శాఖలు చర్యలు తీసుకోవడం జరిగిందని జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి తెలిపారు.



షూ వేసుకుని అనుమతి లేకపోవడంతో బయటే వదిలేస్తున్న అభ్యర్థి





భీమవరంలో పరీక్ష రాసేందుకు వెళుతున్న అభ్యర్థులు

ఏలూరు జిల్లాలో 37మంది గైర్హాజరు

ఏలూరు అర్బన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) బుధవారం ప్రారంభ మయ్యాయి. ఏలూరు సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ పాఠశాల కేంద్రంలో జరిగిన పరీక్షకు ఉదయంపూట 175 మంది అభ్యర్థులను కేటాయించగా 159 మంది, మధ్యాహ్నం పూట 175 మందికి గాను 154 మంది హాజరయ్యారని డీఈవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు. మొత్తం 37 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తలేదని, ప్రశాంతంగా ముగిసిందని వివరించారు.



కాసేపు రిలాక్స్ అవుదాం..



టైమవుతోంది..వెళ్లాలి

పది పరీక్షలకు పక్కా ప్లాన్





మార్చి 15 వరకు 100 రోజుల ప్రణాళిక

పరీక్షల విధుల్లో పాల్గొనే టీచర్లకు ప్రోత్సాహక పాయింట్లు

స్లిప్ టెస్టుల్లో వచ్చే మార్కులే పబ్లిక్ పరీక్షల్లోనూ ప్రతిబింబించాలి

ఒక్కో జవాబుపత్రం దిద్దేందుకు 12 నిమిషాల వ్యవధి

పరీక్షల్లో సంస్కరణలపై ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఆశ మాటామంతీ

ఏలూరు అర్బన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : పాఠశాల విద్యలో కీలకమైన పదో తరగతి పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, సిబ్బంది నియామకాల్లో ఈ ఏడాది పలుమార్పులు జరగనున్నాయి. ఇప్పటివరకు వున్న పాత విధానాలను సమీక్షిం చిన ప్రభుత్వం వివిధ సంస్కరణలను ప్రవేశ పెడుతోంది. ఇందులో భాగంగా ఈనెల 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పది పరీక్షార్థుల కోసం ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్వహిస్తోన్న ప్రత్యేక కార్యాచరణ తరగతులు, స్లిప్ టెస్టుల్లో విద్యార్థుల రోజువారీ ప్రగతిని నేరుగా తల్లితండ్రులే తెలుసుకునే వెసులుబాటు కల్పించగా, తదుపరి చర్యల్లో భాగంగా మార్చినెలలో నిర్వహించనున్న పబ్లిక్ పరీక్షల విధులకు నియమితులయ్యే టీచర్ల విషయంలో ఇప్పటివరకు జిల్లాల డీఈవోలకు వున్న అధికారాలను పరిమితం చేయడంతో పాటు రాష్ట్రస్థాయి నుంచే పర్యవేక్షించేలా కేంద్రీకృత వ్యవస్థను అమల్లోకి తీసుకురావడానికి నిర్ణయించింది. ఎస్ఎస్‌సీ పరీక్షలు, నిర్వహణ, మూల్యాంకనం తదితర అంశాల్లో అమల్లోకి రానున్న సంస్కరణలపై ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఆర్.ఆశ వివరించారు..

లీప్ యాప్‌లో మార్కుల వివరాలు

ఏలూరు జిల్లాలో ఈ ఏడాది టెన్త్ పరీక్షలకు 23,600 మంది విద్యార్థులకు కొంచెం అటు ఇటుగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. పరీక్ష ఫీజుచెల్లింపునకు పెనాల్టీతో ఇంకా గడువు ఉన్నందున పరీక్షార్థుల సంఖ్య ఖచ్చితంగా ఇపుడే నిర్ధారించలేం. ఈ పరీక్షలు జిల్లాలో 134 కేంద్రాల్లో జరుగుతాయి. కొత్తగా జంగారెడ్డిగూడెంలో తపస్ హైస్కూలు, సెయింట్ గ్జేవియర్ హైస్కూలు, ద్వారకా తిరుమల, పెదపాడులలో మరో 4 పరీక్షాకేంద్రాలకు ప్రతిపాదన లున్నాయి. ఇవి ఇంకా ఖరారు కాలేదు. స్లిప్ టెస్టులకు ప్రశ్నాపత్రాన్ని డీసీఈబీ రూపొందించి ఏరోజు కారోజు పాఠశాలలకు పంపిణీ చేస్తుంది. వాటిని జిరాక్స్ కాపీలు తీయించుకుని స్లిప్ టెస్టులు నిర్వహిస్తారు. పరీక్ష ముగిసిన వెంటనే జవాబుపత్రాలను సబ్జెక్టు టీచర్లే మూల్యాంకనం చేసి, మార్కులను లీప్ యాప్‌లో నమోదు చేస్తారు. ఈ మార్కులను విద్యార్థుల తల్లితండ్రులు కూడా తమ మొబైల్ ఫోన్లలో లీప్ యాప్‌లో చూసుకునే వెసులుబాటు కల్పించాం. జవాబుపత్రాలను సంబంధిత సబ్జెక్టు టీచర్లు భద్రపర్చాల్సి ఉంటుంది. స్లిప్ టెస్టుల్లో విద్యార్థి సాధించిన మార్కులే పబ్లిక్ పరీక్షల్లో కూడా రిఫ్లెక్ట్ అయ్యేలా టీచర్లు బాధ్యత వహించాలి. స్లిప్ టెస్టుల్లో వచ్చిన మార్కుల కంటే పబ్లిక్ పరీక్షల్లో ఆయా సబ్జెక్టుల్లో మార్కులు తగ్గితే సంబంధిత ఉపాధ్యాయుడే జవాబుదారీగా ఉంటారు.

మూల్యాంకన విధులు తప్పనిసరి

పరీక్షల నిర్వహణకు ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, స్క్వాడ్ బృందాల అధికారులు, ఇతర సిబ్బంది నియామకాలన్నీ ప్రభుత్వం వద్ద వున్న డేటా నుంచి ర్యాండమ్‌గా ఇకమీదట రాష్ట్రస్థాయిలోనే చేపడతారు. ఇప్పటివరకు ఈ నియామకాలు జిల్లాల్లోనే జరిగేవి. మూల్యాంకనం విధులకు నియమితులయ్యే బార్ కోడింగ్ ఆఫీసర్లు, ఎగ్జామినర్లు, అసిస్టెంట్ ఎగ్జామినర్లు, స్పెషల్ అసిస్టెంట్లు, సిబ్బంది నియామకాలను ప్రభుత్వ పరీక్షల విభాగం నుంచే కేంద్రీకృత స్థాయిలో జరుగుతాయి. విధుల నిర్వహణలో ఎవరికీ మినహాయింపులుండవు. కొందరు ఉపాధ్యాయులు 15-20 సంవత్సరాలుగా పనిచేస్తున్నా ఇంతవరకు టెన్త్ పరీక్షల విధులకు గాని, మూల్యాంకనం విధులకు గాని హాజరుకాకుండా మినహాయింపులు పొందుతున్నారు. ఇకమీదట ఇలా తప్పించుకోవడం కుదరదు.

మూల్యాంకనం నిమిత్తం ఒక్కో అసిస్టెంట్ ఎగ్జామినర్ రోజుకి ఉదయం 20, మధ్యాహ్నం 20 జవాబుపత్రాలను మాత్రమే దిద్దేలా షెడ్యూలు రూపొందించారు. ఒక్కో జవాబు పత్రాన్ని దిద్దడానికి 12 నిమిషాల వ్యవధి నిర్దేశించాం. అంతకంటే ముందుగా జవాబు పత్రాన్ని మూల్యాంకనం చేయడానికి వీలులేదు. ఇలా సమయ నిర్ధేశనం చేయడం వల్ల హడావుడిగా ఆన్సర్ షీటుని ఎవాల్యుయేషన్ చేయకుండా అన్ని ప్రశ్నలకు జవాబులు సరిగా ఇచ్చిందీ, లేనిదీ సమగ్రంగా పరిశీలించుకోవడంతో పాటు, అన్ని జవాబులకు మార్కులు ఇచ్చిందీ, లేనిదీ గమనించుకోవడానికి, చివర్లో మార్కులను లెక్కించి సరిగా నమోదు చేయడానికి వీలుంటుంది.

పరీక్షల విధుల్లో, మూల్యాంకనం విధుల్లో పాల్గొన్న టీచర్లందరినీ ప్రోత్సహించడానికి ఈ ఏడాది నుంచి పాయింట్లు ఇవ్వనున్నారు. ఈ పాయింట్లు సాధారణ బదిలీల్లో ఉపయోగపడేలా ఒక ప్రోత్సాహకంగా ఉంటాయి. అలాగే మూల్యాంకనం విధులకు 30 శాతం మందిని ప్రైవేటు పాఠశాలల నుంచి తీసుకుంటున్నాం. వీరంతా స్పెషల్ అసిస్టెంట్లుగా నియమితులవుతారు.. అని వివరించారు.

వంద రోజుల ప్రణాళిక



పది పరీక్షలకు సన్నద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాలల బాలబాలికలు మంచి ఉత్తీర్ణత సాధించేందుకు మార్చి 15వతేదీ వరకు అమలయ్యేలా వందరోజుల కార్యాచరణ ప్రణాళికను అన్ని హైస్కూళ్లలో విధిగా పాటించాల్సిందే. ముందుగా టెన్త్ విద్యార్థులందరినీ ఫస్ట్ లెవెల్‌లో ఏ,బి,సీ,డీ గ్రూపులుగా విభజించి అన్ని సబ్జెక్టుల్లో పాఠ్యాంశాల బోధన, ఉదయంపూట రివిజన్ క్లాసులు, సాయంత్రం అవే పాఠ్యాంశాలపై స్లిప్ టెస్టులు నిర్వహిస్తారు. ఫస్ట్ లెవెల్‌లో విద్యార్థుల సామర్థ్యాలను, ప్రతిభను మదింపు చేసి వారిని షైనింగ్ స్టార్స్ (ఏ,బీ గ్రూపులు), రైజింగ్ స్టార్స్ (సీ,డీ)లుగా విభజించి సెకండ్ లెవెల్‌లో ప్రత్యేక తర్ఫీదునిస్తారు.

ఏజెన్సీ కరెంట్ కష్టాలకు చెక్!



గోదావరి మీదుగా కొత్త విద్యుత్‌లైన్

రూ.9 కోట్లు నిధులు మంజూరు

కుక్కునూరు, వేలేరుపాడు మండలాలవాసులకు తీపికబురు

కుక్కునూరు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు విద్యుత్ కష్టాలు తీరనున్నాయి. గోదావరి అవతల వైపు ఆంధ్రాలో ఉన్న ఎటపాక మండలం నెల్లిపాక నుంచి గోదావరి మీదుగా ఇవతల వైపు ఉన్న కుక్కునూరు మండలానికి విద్యుత్ టవర్ల ద్వారా కొత్త విద్యుత్ లైన్ వేయడానికి ప్రభుత్వం సుముఖత చూపింది. ఈ పనులకు రూ.తొమ్మిది కోట్లు మంజూరైనట్టు సమాచారం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న సమయంలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు తెలంగాణలోని పాల్వంచ నుంచి విద్యుత్ సరఫరా జరిగేది. ప్రధాన రహదారి పక్క నుంచి 33 కేవీ లైన్ ఏర్పాటు చేసి రెండు మండలాలకు విద్యుత్ సరఫరా జరిగేది. రాష్ట్ర విభజన అనంతరం కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు ఆంధ్రాలో విలీనమయ్యాయి. అప్పటి నుంచి ఈ రెండు మండలాలకు జంగారెడ్డిగూడెం 132 కేవీ సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరుగుతోంది. జంగారెడ్డిగూడెం నుంచి మైసన్నగూడెం, పి.నారాయణపురం, రాచన్నగూడెం మీదుగా వేలేరుపాడు, కుక్కునూరు, రాజీవ్‌నగర్, 33 కేవీ సబ్‌స్టేషన్‌కి విద్యుత్ సరఫరా జరుగుతోంది. మార్గమధ్యలో అటవీ ప్రాంతం ఉండడంతో పాటు దాదాపు 60 కిలోమీటర్ల దూరం ఉంది. ఈక్రమంలో గాలి దుమారం, వర్షాల సమ యంలో విద్యుత్ లైన్లపై చెట్లు విరిగి పడి గంటల తరబడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోంది. లోఓల్టేజ్ సమస్య, కరెంటు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.

ఏలూరు ఎంపీ దృష్టికి సమస్య

రెండు మండలాల విద్యుత్ సమస్యలను ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ దృష్టికి కూటమి నాయకులు పలుమార్లు తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఈ సమస్య పరిష్కరించేలా ట్రాన్స్‌కో అధికారులతో మాట్లాడారు. గోదావరి అవతల వైపు నుంచి ఇవతలకి కొత్త విద్యుత్‌లైన్ ఏర్పాటుపై సర్వే జరపాలని ఎంపీ ఆదేశించారు. రెండు నెలల క్రితం కొత్త విద్యుత్‌లైన్ ఏర్పాటు కోసం సర్వే నిర్వహించారు. ఈ లైన్ పూర్తయితే కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలకు విద్యుత్ కష్టాలు తొలగనున్నాయి.

ఎంపీ కృషితో సమస్య పరిష్కారం



రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి ఈ రెండు మండలాల ప్రజలకు విద్యుత్ కష్టాలు మొదలయ్యాయి. ఏ చిన్నగాలి వచ్చిన విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. దీనిపై ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన చొరవతో కొత్త లైన్ ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి.

-ములిశెట్టి నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు


గోదారి జలాలకు మార్గం ?

అమృత్‌లో విజ్జేశ్వరం నుంచి పైపులైన్ పనులకు టెండర్లు

ఈనెల 23తో ముగియనున్న గడువు

జిల్లాలోని ఐదు మునిసిపాల్టీలకు గోదావరి జలాల సరఫరా

పైప్‌లైన్ రూట్ మ్యాప్ సిద్ధం చేసిన అధికారులు



విజ్జేశ్వరం నుంచి పట్టణాలకు పైపులైన్ వేసే రూట్ మ్యాప్

భీమవరం టౌన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పట్టణాలకు తాగునీటి అవసరాలను తీర్చే పైపులైన్ ప్రాజెక్టుకు టెండర్లు పిలిచారు. ఈ నెల 23 టెండర్ల గడువు ముగియనున్నది.ఈసారి ప్రాజక్టు పనులపై కాంట్రాక్టర్ల నుంచి స్పందన ఉంటుందని అధికారులు ఆశిస్తున్నారు. ఈ ప్రాజక్టుకు సంబంధించి అధికారులు మ్యాప్‌ను సిద్ధం చేశారు. మాసాంతంలోగా టెండర్ల ప్రక్రియ పూర్తిచేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆసక్తి ఉన్న ఏజెన్సీలతో సంప్రదింపులు జరుపుతున్నారు. విజ్జేశ్వరం నుంచి గోదావరి జలాలను నేరుగా పట్టణాల్లోని పంపులు చెరువులకు మళ్లించేలా పైపులైన్ ప్రాజెక్టుకు ప్రణాళిక చేశారు. జిల్లాలో భీమవరం, తణుకు, పాలకొల్లు, నరసాపురం, ఆకివీడు పట్టణాలకు పైపులైన్ ప్రాజెక్టు ద్వారానే గోదావరి జలాలను మళ్లిస్తారు. పట్టణాల్లో ఉన్న నీటిశుద్ధి ప్లాంట్‌లద్వారా శుద్ధి జలాలను పట్టణ వాసులకు సరఫరా చేస్తారు. అందుకోసం అమృత్- 2.0 పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నాయి. మంచినీటి పైపులైన్‌లకు సంబంధించి రూ 489.24 కోట్లు కేటాయించారు. పైపులైన్ ప్రాజక్టు ఈసారి టెండర్లు ఖరారైతే పనులు ప్రారంభించనున్నారు.రెండేళ్ల వ్యవధిలో ప్రాజెక్టు పూర్తి చెయ్యాలనే సంకల్పంతో అధికార యంత్రాంగం ఉంది.

మునిసిపాల్టీల వారీగా నిధులు

పైపులైన్ పనులకు సంబంధించి భీమవరం మునిసిపాల్టీకి రూ.167.72 కోట్లు, ఆకివీడుకు రూ 76.34 కోట్లు,నరసాపురం రూ.125.92 కోట్లు, పాలకొల్లు రూ.119.26 కోట్లు, తణుకు మునిసిపాల్టీకి రూ.118.11 కోట్లు కేటాయించారు. ఈ నిధులతోపాటు తాడేపల్లిగూడెం మునిసిపాల్టీకి సంబంధించి మంచినీటి సరఫరా అభివృద్ధి పనులకు రూ.75.32 కోట్లు, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులకు సంబంధించి రూ88.18 కోట్లతో టెండర్లు పిలిచారు. నెలాఖరు నాటికి ఎంత మంది టెండర్లు వేసిందీ.. అర్హత సాధించిన కంపెనీలు వివరాలు తెలియనున్నాయి. అన్ని సక్రమంగా జరిగితే వచ్చే ఏడాదిలో పైపులైన్ పనులు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి.



తాడేపల్లిగూడెంలోని రెండో సమ్మర్ స్టోర్‌ట్యాంక్ పైపులైన్ ఏర్పాటు కోసం ఉంచిన పైపులు

తీరనున్న దాహార్తి

సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పైపులైన్‌కు రైల్వే శాఖ అనుమతులు

తాడేపల్లిగూడెం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చే రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పైపులైన్‌కు రైల్వేశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. రైల్వే అధికారుల బృందం పరిశీలించింది. ట్రాక్ కింద నుంచి పైపు లైన్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. సమగ్ర నివేదిక రైల్వేశాఖ తయారు చేసి విజయవాడలోని ప్రాంతీయ కార్యాలయానికి అందజేసింది. ప్రజారోగ్యశాఖ, రైల్వే అధికారులతో చర్చలు జరిగాయి. రైల్వే ట్రాక్ కిందగా పైపులైన్ నడిపేందుకు గాను రైల్వే శాఖకు రూ.10 లక్షల నుంచి 15 లక్షలు వరుకు కట్టాల్సి ఉంది. దీన్ని కూడా ప్రభుత్వం చెల్లించేదిశగా అధికారులు చర్యలు తీసుకున్నారు.సంబంధిత కాంట్రాక్టర్‌కు కూడా బిల్లులు విడుదల చేశారు. ఈపైపు లైన్ ఏర్పాటుకు రూ.41 కోట్లు రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసింది. ఇక నేషల్ హైవే కింద నుంచి కూడా పైపులైన్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే దీనికి అనుమతులు వచ్చాయి.పట్టణంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు రూ.88 కోట్లు మంజూరయ్యాయి.ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు చురుగ్గా సాగేందుకు మార్గం సులభతరమైంది. గతలో ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌కు రూ.32 కోట్లు మంజూరైంది.



సత్యకృష్ణను అరెస్టు చేయాలంటూ ఆకివీడు పోలీస్‌స్టేషన్ దగ్గర నిరసన తెలుపుతున్న దళితులు, మైనార్టీలు, బీసీలు

డిప్యూటీ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సత్యకృష్ణను అరెస్టు చేయాలి

ఆకివీడు /పాలకోడేరు /కాళ్ల/ ఉండి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఏపీ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజుపై తీవ్రమైన పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన బహుజన సేన ఏపీ స్టేట్ కో-ఆర్డినేటర్ గుంపుల సత్యకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. బుధవారం ఆకివీడు పోలీస్ స్టేషన్ దగ్గర ఆందోళన చేశారు. రఘురామ కృష్ణరాజుకు ఎటువంటి ముప్పు తలెత్తినా సత్యకృష్ణదే బాధ్యతన్నారు. ఎక్కడో తాడేపల్లిగూడెంలో మాట్లాడడం కాదని నియోజకవర్గానికి వచ్చి మాట్లాడితే సత్తా ఏమిటో చూపుతామన్నారు. మద్దా నరేష్, బెంజిమెన్, వెలగపల్లి అబ్బులు, కటికల దీనరాజు, బొండాడ యోనా, చిట్టూరి ఆనంద్, ఎండీ అజ్మల్, బొల్లా శేషుబాబు, నౌకట్ల రామారావు,నాగరాజు, పెద్దిరాజు, బాదం శ్రీను, శివ, మోటుపల్లి రామవరప్రసాద్, బొల్లా వెంకట్రావు, గంధం ఉమా తదితరులు ఉన్నారు. పాలకోడేరు మండల కూటమి నాయకులు పాలకోడేరు పోలీస్‌స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ మంతెన రవివర్మకి ఫిర్యాదు చేశారు. రాజ్యాంగబద్ధంగా ఉన్నత పదవుల్లో ఉండి నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజలకు సేవ చేసే రఘురామకృష్ణరాజుపై అత్యంత అవమానకరమైన, అసభ్యకరమైన, చట్టవిరుద్ధమైన వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చట్టపరంగా తగుచర్యలు తీసుకోవాలని కోరారు. మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు సూర్యనారాయణ రాజు, సాంబ్రాణి సత్యశ్రీ శంకరుడు, ఎస్.శ్రీనివాస్, కె.ఏసురత్నం, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాళ్ల మండల కూటమి నాయకలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎంపీపీ పెన్మెత్స విశ్వనాథరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు ఆరేటి వెంకటరత్న ప్రసాద్, డీసీ ఛైర్మన్ తోట ఫణిబాబు, దళిత నాయకులు బుంగా ఆదాము, యాళ్ల చిట్టిబాబు, ముత్యం ప్రభాకర్, కొవ్వాడ రాజారావు తదితరులు పాల్గొన్నారు. అనుచిత శ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ ఉండి మండల నీటి సంఘం అధ్యక్షుడు మంతెన సాయి లచ్చిరాజు, కళ్లేపల్లి సతీష్‌రాజు, జుత్తుగ శ్రీనివాసరావు, గురుగుబిల్లి సత్యనారాయణ, కందుల బలరాం, కన్నెగంటి రూత్‌కళ తదితరులు ఉండి పోలీసుస్టేషన్‌లో వినతిపత్రం అందించారు.



దుర్గానంద్ కావ్యం అంతర్గోళాలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

మహాకవి దుర్గానంద్ అంతర్గోళాలు ఆవిష్కరణ

పెనుగొండ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి):తెలుగు భాష అంతరించిపోతున్న తరుణంలో తెలుగు భాషలో అమిత అభిమానాన్ని ఆదరణ పొందిన మహా కవి దుర్గానంద్ పునర్ముద్రిత మహాకావ్యం అంతర్గోళాలు ఆవిష్కరణ తమ కళాశాలలో జరగడం ఆనందదాయకమని పెనుగొండ ఎస్‌వీకేపీ డాక్టర్ కెఎస్ రాజుఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు అన్నారు. బుధవారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్గోళాలు కావ్య ఆవిష్కరణ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామచంద్రరాజు మాట్లాడుతూ 1983లో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారని 43 సంవత్సరాల తరువాత మళ్లీ జరగడం ఆనందదాయకమన్నారు. కళాశాల అధ్యక్షుడు తాడి నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో మానవీయ విలువలను పెంచుతుందన్నారు. దక్షిణ భారత హిందీ ప్రచారసభ సభ్యులు డాక్టర్ పేరి శెట్టి శ్రీనివాసరావు, సినీ గేయ రచయిత, కవి రసరాజు, రచయిత, అనువాదకుడు దుర్గానంద్ కుమారులు చక్రాల హర్షవర్ధన్ రాజు, కవి చక్రాల సూర్య, కవయిత్రి భల్లం వెంకట రమాదేవి, తెలుగు విభాగాధిపతి కర్రి సురేష్‌బాబు, తెలుగు అధ్యాపకుడు సుబ్బారావు పాల్గొన్నారు.

మద్ది ఆంజనేయుడి ఆదాయం 50.91 లక్షలు



జంగారెడ్డిగూడెం రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయ హుండీ ఆదాయం బుధవారం లెక్కించారు. జిల్లా దేవదాయ శాఖ అధికారి కూచిపూడి శ్రీనివాసు పర్యవేక్షణలో కెవీబీ బ్యాంక్ సిబ్బంది సమక్షంలో హుండీలను తెరచి లెక్కించారు. మొత్తం 63 రోజులకు రూ.48,82,724, అన్నదానం హుండీ ద్వారా రూ.2,08,802 మొత్తం రూ.50,91,526 ఆదాయం సమకూరినట్టు ఈవో చందన తెలిపారు.



అగ్నివీర్‌కు హాస్టల్ విద్యార్థి ఎంపిక

తణుకు రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి):ఇటీవల జరిగిన అగ్నివీర్ ఎంపిక పోటీలలో పైడిపర్రు సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ కళాశాల విద్యార్థుల వసతి (హాస్టల్) విద్యార్థి తానేటి రత్నకుమార్ ఉద్యోగానికి ఎంపికైనట్లు హాస్టల్ వెల్ఫేర్ అధికారి ఫణికుమార్ తెలిపారు. ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ తణుకు ఎస్సీవీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతూ క్రీడల్లో అనేక మెడల్ సాధించినట్లు తెలిపారు.వివిధ క్రీడా పోటీలలో పతకాలు సాధించడంతో పాటు ఆర్మీలో చేరాలన్న ఆసక్తితో ఇటీవల జరిగిన అగ్నివీర్ 2025 రిక్రూట్‌మెంట్‌లో పాల్గొని ఎంపికైనట్లు తెలిపారు. అగ్నివీర్‌కు ఎంపికైన రత్నకుమార్‌ను జిల్లా సాంఘీక సంక్షేమ శాఖాధికారి ఎన్‌వీ అరుణ కుమారి, తణుకు సహాయ సాంఘీక సంక్షేమ అధికారి పీవీడీ ప్రసాద్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ఫణికుమార్, రామకృష్ణ, సిబ్బంది అభినందించారు.

13న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

పెదవేగి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పెదవేగిలోని జవహర్ నవోదయ విద్యాలయం(జేఎన్‌వీ)లో 6వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 13వ తేదీ శనివారం ప్రవేశపరీక్ష నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని జేఎన్‌వీ ప్రిన్సిపాల్ దాసరి పరశురామయ్య తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో 22 కేంద్రాల్లో ప్రవేశపరీక్ష జరుగుతుందని, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో 12 కేంద్రాలు, తూర్పుగోదావరి జిల్లాలో 2 కేంద్రాల్లోనూ ప్రవేశపరీక్ష నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని చెప్పారు. మొత్తం 4,393 మంది దరఖాస్తు చేసుకున్నారని, 13వ తేదీ ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని ఆయన తెలిపారు.



విమాన చార్జీలకు రెక్కలు

› ఇప్పటికే రైళ్లు, బస్సులకు సంక్రాంతి రద్దీ
› టిక్కెట్లు ఫుల్ అవడంతో విమానాల్లో వచ్చేందుకు ప్రయత్నాలు
› ధరలు చూసి బెంబేలు

నరసాపురం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): గత నెల మొదటి వారంలో హైదరాబాద్ నుంచి రాజమండ్రికి జనవరి 10వ తేదీకి విమాన టిక్కెట్ ధర రూ. 4500 ఉండేది. అయితే బుధవారం నాటికి ఈ ధర రూ. 10 వేలకు చేరింది. అలాగే బెంగుళూరు నుంచి రాజమండ్రికి టిక్కెట్ ధర గత నెల మొదటి వారంలో రూ. 5500 ఉండేది. బుధవారం ఈ ధర రూ. 12వేలకు చేరింది. సంక్రాంతికి స్వగ్రామాలకు వచ్చేందుకు వివిధ రాష్ట్రాల్లో స్థిరపడిన జిల్లా వాసులు గత నెలలోనే చాల మంది రైళ్లు, బస్సు టిక్కెట్లు బుక్ చేసుకున్నారు. అయితే చాలా మందికి టిక్కెట్‌లు దొరకలేదు. అన్ని రైళ్లల్లో రిజర్వేషన్లు రిగ్రెట్ చూపిస్తోంది. ఆర్టీసీ రెగ్యులర్ బస్సులు కూడా ఫుల్ అయ్యాయి. దీంతో చాలామంది రాజమండ్రి వచ్చి అక్కడి నుంచి జిల్లాలోని స్వగ్రామాలకు వెళ్లేందుకు విమాన టిక్కెట్లు బుక్ చేసుకున్నారు. మరికొందరు స్పెషల్ రైళ్ల కోసం వేచి చూశారు. అయితే ఇప్పటి వరకు దక్షిణ మధ్య రైల్వే స్పెషల్ రైళ్ల జాబితా ప్రకటించలేదు. దీంతో చాలా మంది విమానాల్లో వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. అయితే టిక్కెట్ల ధరలు చూసి బెంబేలెత్తుతున్నారు. గత నెలలోనే బుక్ చేసుకుని ఉంటే బాగుండేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా జనవరి 9 నుంచి 13 వరకు ఎక్కువ మంది స్వగ్రా మాలకు బయలుదేరుతారు. 16 నుంచి 19 తేదీల మధ్య తిరుగు ప్రయాణం అవుతారు. ఈ తేదీల్లోనే విమాన టిక్కెట్ ధరలు కొండడెక్కి కూర్చున్నాయి, వీటికి ముందు రోజుల్లో ధరలు రూ. 5 వేల నుంచి రూ. 7 వేల మధ్యే ఉన్నాయి. పండుగ దగ్గరపడే కొద్దీ డిమాండ్‌ను బట్టి ధరలు పెరిగిపోతున్నాయి. రానున్న రోజుల్లో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు.

బుధవారం నాడున్న విమాన టిక్కెట్ల ధరలు

- **హైద్రాబాద్ నుంచి రాజమండ్రికి...**

జనవరి 10న రూ. 10వేలు, 11న రూ. 11వేలు, 12న రూ. 8వేలు, 13న రూ. 8వేలు, 14న రూ. 5 వేలు టిక్కెట్ ధర ఉంది. ఇక తిరుగు ప్రయాణంలో 16న రూ. 9వేలు, 17, 18 తేదీల్లో రూ. 11 వేలు, 19 రూ. 5300 ఉంది.

- **బెంగళూరు టూ రాజమండ్రి..**

9న రూ. 6 వేలు, 10న రూ. 12 వేలు, 11న రూ. 10 వేలు, 12న రూ. 7వేలు, 13న రూ. 7 వేలు ఉన్నాయి. తిరుగు ప్రయాణంలో 16, 17, 18 తేదీల్లో రూ. 8 వేలు ఉంది. సాధారణ రోజుల్లో ఈ ప్రయాణ ఛార్జీ డిమాండ్ బట్టి రూ. 4 వేల నుంచి రూ. 5 వేల మధ్యే ఉంటుంది.

- **చెన్నై నుంచి రాజమండ్రి...**

9న రూ. 6 వేలు, 10న రూ. 9 వేలు, 11న రూ. 8 వేలు, 12న రూ. 6 వేలు ఉంది. తిరుగు ప్రయాణంలో 16, 17న రూ. 7వేలు, 18, 19న రూ. 8 వేలు పలుకుతున్నాయి.

24 నుంచి 30 వరకు ప్రత్యేక రైళ్లు

ఏలూరు క్రైం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): క్రిస్మస్, న్యూ ఇయర్ సందర్భంగా ప్రయాణికుల రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే రెండు ప్రత్యేక రైళ్లను నడపనుంది. రైల్ నంబర్ 07196 చర్లపల్లి - కాకినాడ టౌన్ (బుధ, గురు) 24 డిసెంబరు నుంచి 30 డిసెంబరు వరకు నడపనుంది. రైల్ నంబర్ 07195 కాకినాడ టౌన్ - చర్లపల్లి (ఆది, బుధ) డిసెంబరు 28 నుంచి డిసెంబరు 31 వరకు నడపనుంది. ఇవి నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ళ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం, టౌన్, తణుకు, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో ఆగనున్నాయి. ఈ రైళ్లల్లో ఫస్ట్‌క్లాస్ ఏసీ, సెకండ్ క్లాస్ ఏసీ, త్రీ టైర్ ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని తెలిపారు.



జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులు

జాబ్‌మేళాలో 63 మంది ఎంపిక

ఆచంట, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): యువతీ యువకులకు ఉద్యోగావకాశాల కల్పనలో భాగంగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆచంట ప్రభుత్వ ఐటీఐలో బుధవారం నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 169 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 63 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ ఐవీవీ సత్యనారాయణరాజు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి పి.లోక్‌మాన్, జాన్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వి.మనోజ్ పాల్గొన్నారు.

స్వామి పదవీ కాలం పొడిగింపు

భీమవరం-ఆంధ్రజ్యోతి: ఏపీ స్టేట్ టైలర్ డవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ ఛైర్మన్‌గా ఆకాశపు వీర వెంకట లక్ష్మీ నరసింహస్వామిని మరో ఆరు నెలలు ఛైర్మన్‌గా పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తొలుత 6 నెలలు పదవీ కాలానికి ఆయనను నియమించింది.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఉమ్మడి జిల్లా రెండో అదనపు జిల్లా జడ్జి ఇందిరా ప్రియదర్శిని

పౌర హక్కులు కాపాడాల్సిన బాధ్యత మనదే

ఏలూరు క్రైం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): స్వేచ్ఛ, సమానత్వంతో ప్రతి పౌరుడు జీవించే హక్కును కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఉమ్మడి జిల్లా రెండో అదనపు జిల్లా జడ్జి యు. ఇందిరా ప్రియదర్శిని అన్నారు. బుధవారం మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా వన్-కె-వాక్‌ను ఆమె జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ పౌరులను చైతన్య పరచడం కోసం ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి మనిషి స్వతంత్రంగా జీవించి, తన మనుగడను కాపాడుకోవడానికి హక్కులు సహకరిస్తాయన్నారు. సమాజంలో వివక్ష లేకుండా అందరూ సమానంగా జీవించాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి పారిస్ వేదికగా 1948 డిసెంబరు 10న సభ్య దేశాల సమ్మతితో ఈ హక్కుల ఒప్పందం జరిగిందన్నారు. ప్రతి మనిషి సమాజంలో గౌరవంగా జీవించే హక్కును కలిగి ఉండాలన్నారు. అలాంటి హక్కులకు భంగం కలిగినప్పుడు మానవ హక్కుల కమిటీని గానీ, న్యాయ సేవాధికార సంస్థను గానీ సంప్రదించవచ్చని సూచించారు. ఏడో అదనపు జిల్లా జడ్జి వై శ్రీనివాసరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కేకేవీ బులికృష్ణ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి పీఎస్‌వీబీ కృష్ణసాయితేజ, మొబైల్ కోర్టు జడ్జి మేరీ, లోక్ అదాలత్ మెంబరు అబ్బినేని విజయకుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనె సీతారాం, సీడబ్ల్యూసీ ఛైర్మన్ పి. వెంకటేశ్వరరావు, ఏజీపీ గెల్లా శ్రీనివాసరావు, ఇతర న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, మహిళా సంక్షేమ విభాగం పీడీ రమాదేవి, క్రాఫ్ ఎన్జీవో వినోద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నృత్యోత్సవాలు

ఏలూరు రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఏలూరు నగరానికి చెందిన ప్రముఖ నృత్య సంస్థ అభినయ నృత్యభారతి 30వ జాతీయ నృత్యోత్సవాలు, నృత్యపోటీలు ఈ నెల 26, 27, 28 తేదీల్లో వైఎంహెచ్‌ఏ హాల్లో నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి, నాట్యాచార్య దువ్వి హేమ సుందర్, ఆహ్వాన సంఘం కార్యదర్శులు లేళ్ళ వెంకటేశ్వరరావు, దువ్వి రామారావు తెలిపారు. కర పత్రాలను ఎమ్మెల్యే బడేటి చంటి ఆవిష్కరించారు. నృత్యోత్సవాలకు సుమారు 18 రాష్ట్రాల నుంచి శాస్త్రీయ నృత్య కళాకారులు హాజరవుతారని, నృత్య పోటీలకు తెలుగు రాష్ట్రాల నుంచి 500 మంది చిన్నారి నర్తకులు విచ్చేసి తమ ప్రతిభ కనబర్చనున్నారని తెలిపారు. అనంతరం 18 మంది యువనర్తకులకు, నృత్య కౌముది, సేవా తపస్వి, నృత్య తపస్వి, వంటి అవార్డులతో పాటు గెలుపొందిన చిన్నారులకు నగదు బహుమతులు అందజేస్తామన్నారు.



చెత్త తొలగిస్తున్న విప్ నాయకర్

స్వయంగా చెత్త తొలగించిన విప్ నాయకర్

నరసాపురం టౌన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలో చెత్త కుప్పలకు మోక్షం లభించింది. పది రోజులుగా వార్డుల్లో పేరుకుపోయిన చెత్త బుధవారం ఉదయంతో క్లీన్ అయింది. అదెలా అంటే.. ప్రభుత్వ విప్ నాయకర్ తెల్లవారుజామున వార్డుల్లో ఆకస్మిక తనిఖీ చేశారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్తకుప్పల్ని చూసి మునిసిపల్ సిబ్బందిపై ఫైర్ అయ్యారు. తక్షణం తొలగించాలని ఆదేశించడమే కాక స్వయంగా ఆయన ప్రభుత్వ అస్పత్రి వద్ద చెత్తను తొలగించి శ్రమదానం చేశారు. స్టీమర్ రోడ్, రాయపేట, పొన్నపల్లి, గోదావరి ఒడ్డు, వైఎస్సార్ కాలనీ తదితర ప్రాంతాల్లోని చెత్తంతా శుభ్రం చేసే వరకు ఆయన వార్డుల్లో తిరిగారు. ఒక్కసారిగా సిబ్బంది చెత్త తొలగించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆయన వెంట కమిషనర్ అంజయ్య, డీఈ ప్రసాద్, ఏఈ నవ్య, కిషోర్ తదితరులు ఉన్నారు.

సంక్రాంతికి వచ్చేశాం..!



చాట్రాయి: గ్రామాలో గంగిరెద్దుల సందడి మొదలు కావటంతో సంక్రాంతి శోభ సంతరించుకుంది. అయ్యగారికి దణ్ణం పెట్టు, అమ్మ గారికి దణ్ణం పెట్టు, మీ ఇల్లు పాడి పంటలతో చల్లంగా ఉండాలి అని గంగిరెద్దుతో ఇంటి ముందు ఆడించి ఇచ్చిన సొమ్ము పుచ్చుకుంటున్నారు గంగిరెద్దును ఆడించే వారు. గంగిరెద్దు తమ ఇంటి ముందుకు వస్తే శుభం కలుగుతుందని గ్రామీణుల విశ్వాసం. అందుకే లేదనకుండా ధర్మం చేస్తారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి.. మరొకరికి గాయాలు



పెదవేగి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. ఏలూరు అశోక్‌నగర్‌కు చెందిన తెన్నేటి సాయికృష్ణ, పి.చైతన్యప్రసాద్‌లు ఇద్దరూ కలిసి బుధవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో పెదవేగి మం డలం జానంపేట ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. ఏలూరు- చింతల పూడి ప్రధాన రహదారిలోని ఎఫ్‌సీఐ గొడౌన్స్ దాటిన తరువాత చింతలపూడి నుంచి ఎదురుగా ఎక్సైజ్ శాఖకు చెందిన అద్దె వాహనం వస్తోంది. ద్విచక్రవాహనంపై వెళ్తున్న సాయికృష్ణ ఎదురుగా వెళ్తున్న మరో వాహనాన్ని తప్పించబోయాడు. అదే క్రమంలో ఎదురుగా వస్తున్న ఎక్సైజ్ శాఖకు చెందిన అద్దెవాహనం ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం వెనుక కూర్చున్న పి.చైతన్య వరప్రసాద్ ఎగిరి పడటంతో తలకు తీవ్రగాయమైంది.108 వాహనంలో ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించగా చైతన్య వర ప్రసాద్(19) చికిత్స పొందుతూ మృతి చెందాడు. సాయికృష్ణ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ప్రమాదంపై కేసునమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని పెదవేగి ఎస్‌ఐ మాదల హరిగోపాల్ తెలిపారు.

వ్యాను ఢీకొని వృద్ధుడి మృతి...

మొగల్తూరు, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి):సైకిల్‌పై వెళ్తున్న వృద్ధుడిని వ్యాన్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పేరుపాలెం సౌత్ గ్రామానికి చెందిన బోణం నర్సింహరావు(75)అనే వృద్ధుడు గ్రామంలో సైకిల్‌పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నర్సింహరావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై నర్సింహరావు కుమారుడు వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నర్సింహరావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నరసాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్టు ఎస్‌ఐ నాగలక్ష్మి తెలిపారు.

చోరీ కేసులో ఒకరికి మూడు నెలల జైలు

భీమడోలు, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): భీమడోలు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు చోరీ కేసులో ఒకరికి మూడు నెలలు జైలు శిక్ష, రూ.500 జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. భీమడోలు మండలం అన్నెవారిగూడెం గ్రామంలో 2021 సంవత్సరంలో గుర్రాల సతీశ్ అనే వ్యక్తి తుంగ రాంబాబు ఇంట్లో దొంగతనం చేశాడు. ఈ కేసుకు సంబంధించి నిందితుడిపై నేరం రుజువు కావడంతో భీమడోలు సివిల్ కోర్టు జడ్జి ఎన్.ఎస్.ప్రియదర్శిని ఈ తీర్పు చెప్పారు.

పురుగు మందు తాగిన దివ్యాంగుడి మృతి

మొగల్తూరు, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): ఏమీ చేయలేకపోతున్నామనే మనస్థాపంతో ఒక దివ్యాంగుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మొగల్తూరు స్టేషన్ పరిధి ఎల్.బి.చర్ల గ్రామానికి చెందిన తోట వెంకట రత్నం(55) అనే దివ్యాంగుడు మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో పురుగు మందు తాగాడు. విషయాన్ని గుర్తించిన అతని సోదరుడు నరసాపురం ఆసుపత్రికి తరలించి వైద్యం చేయిస్తుండగా బుధవారం ఉదయం మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుని సోదరుడు రాఘవులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ వై.నాగలక్ష్మి తెలిపారు.

బాలిక మిస్సింగ్ కేసులో నిందితుడి అరెస్ట్

భీమవరం క్రైం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): బాలిక మిస్సింగ్ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్టు భీమవరం టూటౌన్ పోలీసులు బుధవారం చెప్పారు. భీమవరం పట్టణంలోని సత్యవతి నగర్‌కు చెందిన బాలిక(17) ఈ నెల 2వ తేదీ నుంచి కనిపించడం లేదని బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై టూటౌన్ సీఐ జి.కాళీచరణ్ కేసు నమోదు చేశారు. ఆకివీడు మండలం తాళ్లపాడు గ్రామానికి చెందిన టి.అశోక్ మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడని తెలియడంతో నరసాపురం డీఎస్పీ జి.శ్రీవేద నిందితుడిని అరెస్ట్ చేశారు.

దొరికిన దొంగల ముఠా

ద్వారకాతిరుమల, గణపవరం, జంగారెడ్డిగూడెంలలో అరెస్టులు - సొత్తు రికవరీ వివరాలు మీడియాకు వెల్లడి





రికవరీ చేసిన చోరీ సొత్తు.. నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ కిశోర్

ఏలూరు క్రైం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల చోరీలకు పాల్పడిన ముఠాలోని నలుగురిని అరెస్టు చేసినట్టు ఏలూరు జిల్లా ఎస్పీ కె.పి.ఎస్.కిశోర్ తెలిపారు. ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుల వివరాలు ఎస్పీ వెల్లడించారు. ద్వారకాతిరుమలలోని కనిగొళ్ల లక్ష్మీకాశీ విశ్వనాథం ఈ ఏడాది నవంబర్ 2న అశ్వరావుపేటలోని ఓ ఇంట్లో రూ.లక్షా 70 వేల రూపాయల నగదు, రెండు కాసుల బంగారపు ఆభరణాలు అపహరించుకుపోయారు. ద్వారకాతిరుమలలోని పోలుబోయిన లక్ష్మయ్య ఇంటి తలుపులు పగుల గొట్టి బీరువాలో ఉన్న ఏడు కాసుల బంగారు ఆభరణాలు అపహరించుకుపోయారు.ఈ రెండు ఘటలపై ద్వారకాతిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. భీమడోలు సీఐ యు.జె.విల్సన్ ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల ఎస్‌ఐ సుధీర్, తమ సిబ్బందితో దర్యాప్తు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించారు. ఈ నేరానికి పాల్పడిన జంగారెడ్డిగూడెం డాంగేనగర్‌కు చెందిన పోలవరపు దుర్గా ప్రసాద్(25)ను అరెస్టు చేశారు. అతనిపై 90 దొంగనాల కేసులు, మూడు గంజాయి కేసులున్నాయన్నారు. ఈనేరానికి పాల్పడిన ముఠాలోని సభ్యులైన తాడేపల్లిగూడెంలోని వేకర్స్ కాలనీ యర్రసాని లక్ష్మణ్(20)ని అరెస్టు చేయగా అతనిపై 80 చోరీ కేసులు, మూడు గంజాయి కేసులున్నాయి. వీరిద్దరితో పాటు తాడేపల్లిగూడెంలోని రామారావుపేటకు చెందిన గుత్తుల రవికుమార్(25)ను అరెస్టు చేయగా అతనిపై 26 దొంగతనం కేసులు, మూడు గంజాయి కేసులున్నాయి. చోరీ సొత్తును ఏలూరు తంగెళ్ళమూడికి చెందిన విశాఖ వసంత అనే మహిళకు ఇచ్చి వాటిని విక్రయాలు చేయిస్తున్నట్టు తేలింది. దీంతో ఆమెను కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుల్లోనే గతంలో దత్తు నవీన్, గొల్లపల్లి సాయికిరణ్, పొందుగల అరవింద్‌లను అరెస్టు చేసినట్టు చెప్పారు. ఈ నేరస్తులపై వరంగల్ జిల్లా రఘునాధపల్లి పోలీస్ స్టేషన్ రాచకొండ జిల్లా యాదగిరి గుట్ట పోలీస్ స్టేషన్, ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు, సనత్ నగర్ పోలీస్ స్టేషన్, రాజమండ్రి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్, కృష్ణా జిల్లా చిలకలపూడి పోలీస్ స్టేషన్, నర్సాపురం టౌన్ పోలీస్ స్టేషన్లలో మొత్తం 9 దొంగతనాలకు పాల్పడ్డారని, వీరి నుంచిరూ.22లక్షల విలువైన 184.37 గ్రాముల బంగారం ఆభరణాలు, మూడు మోటారు సైకిళ్లు, రూ.11 లక్షల విలువైన ఒక బుల్లెట్, రూ.రెండు లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ వివరించారు. వీరి నుంచి మొత్తం 35 లక్షల రూపాయల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

గణపవరంలో ఇద్దరి అరెస్టు..

ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్టు చేసి వారి నుంచి రూ. రెండు లక్షల విలువైన చోరీ సొత్తును గణపవరం ఎస్‌ఐ మణికుమార్ స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా ఎస్పీ కెపిఎస్ కిషోర్ చెప్పారు. ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసు వివరాలను వెల్లడించారు. గణపవరానికి చెందిన బల్లారపు శ్యామ్‌బాబు (23) అతని స్నేహితుడైన అదే గ్రామానికి చెందిన పొలిమాటి కృష్ణ కిషోర్(20) చెడు వ్యసనాలకు బానిసలయ్యారు. వ్యసనాలకు డబ్బులు కోసం వారి ఇంటి సమీపంలో నివాసం ఉంటున్న నక్కల కృష్ణ ఇంట్లో రెండు లక్షల రూపాయల విలువైన వెండి, బంగారపు వస్తువులను అపహరించుకుపోయారు. ఈ ఘటనపై గణపవరం ఎస్‌ఐ మణికుమార్ కేసు నమోదు చేయగా జిల్లా ఎస్పీ కేపీఎస్ కిషోర్ ఆదేశాల మేరకు ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో నిడమర్రు సీఐ ఎన్.రజనీకుమార్ ఆధ్వర్యంలో గణపవరం ఎస్‌ఐ మణికుమార్ సిబ్బంది కలిసి నిఘా ఏర్పాటు చేశారు. బుధవారం వీరిని అరెస్టు చేసి చోరీ సొత్తు రికవరీ చేశామన్నారు. కుమార్తె పెళ్లి కోసమని దాచిన సొమ్మును దొంగలు కాజేశారు. ఆ సొమ్మును పోలీసులు రికవరీ చేసి క్షేమంగా అందజేయడంతో బాధితులు పోలీసులకు పాదాభివందనం చేశారు.

జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో సొత్తు రికవరీ



చోరీ సొత్తు అందజేస్తున్న ఏఎస్పీ సుస్మితా

జంగారెడ్డిగూడెం, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): నిద్రపోతున్న వృద్ధ దంపతుల ఇంట్లోకి ప్రవేశించి వారిని బంధించి బంగారం, వెండి దోచుకుపోయిన కేసును పోలీసులు ఛేదించారు. ఈ మేరకు జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మితా రామనాథన్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. అతి తక్కువ కాలంలో కేసును ఛేదించి రూ.43 లక్షల విలువైన బంగారం, వెండి వస్తువులను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్టు తెలిపారు.సెప్టెంబరు 23వ తేదీ తెల్లవారుజామున మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన వందనపు రుక్కయ్య, లక్ష్మీ అంజి కుమారి ఇంట్లోకి దొంగలు చొరబడి వృద్ధ దంపతులను బంధించి బంగారం, వెండి నగదు దోచుకుపోయారు. ఈ ఘటనలో ఐదుగురిని కొద్ది రోజుల్లోనే పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి దోచుకున్న నగలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న రూ.40 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.మూడు లక్షల విలువైన వెండి వస్తువులను స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏఎస్పీ సుస్మిత రామనాధన్ చేతుల మీదుగా బుధవారం బాధితులకు అందజేశారు. అనంతరం ఏఎస్పీ సుస్మిత మాట్లాడుతూ రాత్రి పది గంటలు దాటిన తరువాత ఎవరైనా అపరిచితులు అనుమానంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అతి తక్కువ రోజుల్లోనే పోయిన నగలు, వెండి వస్తువులు తమకు అందజేయడం పట్ల పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. సీఐ ఎం.వి. సుభాష్, ఎస్సైలు ఎన్.వీర ప్రసాద్, ఎస్.కె. జబీర్, లక్కవరం ఏఎస్సై భాస్కర్ పాల్గొన్నారు.

చోరీ నిందితులను నడిపించిన పోలీసులు

ద్వారకాతిరుమల : నేరస్థులకు భయంపుట్టేందుకు ద్వారకాతిరుమల పోలీసులు వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగలను ద్వారకాతిరుమల పోలీసులు అరెస్టు చేసి బుధవారం ఏలూరులో ఎస్పీ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు అరెస్ట్ అయిన జంగారెడ్డిగూడేనికి చెందిన పోలవరపు నాగదుర్గా ప్రసాద్, తాడేపల్లిగూడేనికి చెందిన యర్రసాని లక్ష్మణ్, గుత్తుల రవికుమార్, విశాఖ వసంతలను భీమ డోలు జంక్షన్ నుంచి కోర్టు వరకు నడిపించుకెళ్లారు. అనంతరం కోర్టులో సరెండర్ చేసినట్లు ఎస్.ఐ. టి.సుధీర్ తెలిపారు.

సత్రంపాడులోని గణనాథుడికి అర్చనలు

ఏలూరుకార్పొరేషన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): మార్గశిర మాసంలోని బుధవారం కావడంతో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలోని సత్రంపాడులోని లక్ష్మీగణపతిస్వామి ఆలయంలో భక్తులు స్వామికి గరికతో అర్చన జరిపి బెల్లం నివేదనలు సమర్పించారు. తొలుత ఆలయ అర్చకులు రెండుచింతల రాఘవేంద్రశర్మ స్వామివారికి పంచామృతాభిషేకం జరిపి అనంతరం పండ్లతో అలంకారం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకుని భక్తి సంకీర్తనలు ఆలపించి భజనలు నిర్వహించారు.

ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ నుంచి మినహాయించాలి

ఏలూరు అర్బన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్‌నుంచి మినహాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం యూటీఎఫ్ జిల్లా నాయకులు ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. డీఎస్సీ నియామక పరీక్షల ద్వారా నియమితులై దశాబ్దాలుగా పనిచేస్తున్న టీచర్లకు టెట్ తప్పనిసరిచేయడం సరికాదన్నారు. రాష్ట్ర విద్యాశాఖమంత్రి ప్రకటించినప్పటికీ ఇంతవరకు ఆ దిశగా చర్యలు లేవని సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సుభాషిణి, రవికుమార్ వినతి పత్రంలో పేర్కొన్నారు.

పెదవేగి ఎస్ఐగా హరిగోపాల్ బాధ్యతలు



పెదవేగి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): పెదవేగి ఎస్ఐగా మాదల హరిగోపాల్ బాధ్యతలు చేపట్టారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన ఆయన శిక్షణ పూర్తి చేసుకుని, తొలిగా పెదవేగి ఎస్ఐగా విధుల్లో చేరారు. ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన హరి గోపాల్, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్‌ను బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించారు. విధి నిర్వహణలో చిత్తశుద్ధితో, ప్రజల నమ్మకాలను అనుగుణంగా విధులు నిర్వర్తిస్తూ, ప్రజల నమ్మకాలను చూరగొనా లన్నారు. అనంతరం హరిగోపాల్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఆకాంక్షలకు అనుగుణంగా వారి ఆదేశాలను పాటిస్తూ చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉద్యోగ నిర్వహణ చేస్తామన్నారురు. ఇప్పటివరకు పెదవేగి ఎస్ఐగా పనిచేసిన కె.రామకృష్ణను స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ చేశారు.

పాలనలో సందేహాలను నివృత్తి చేసుకోండి

కామవరపుకోట, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి):వివిధ శాఖల పరిపాలనలో ప్రజా ప్రతినిధులకు ఉన్న సందేహాలను ఈ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో నివృత్తి చేసుకోవాలని కామవరపుకోట ఎంపీడీవో బి.శ్రీనివాసులు పేర్కొన్నారు.బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మీ అధ్యక్షత వహించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖల ప్రగతిని వివరించారు. ఐసీడీఎస్ సీడీపీవో బ్యూలా శాఖ ప్రగతిని తెలియచేస్తుండగా అవేమీ జరగడంలేదని సభలో పలువురు పేర్కొన్నారు. వెలుగు ఏపీవో సుబ్రహ్మణ్యం తన శాఖ ప్రగతిని విశదీకరించారు. ఉద్యానశాఖ ఏపీవో రత్నమాల ఉద్యాన శాఖలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పథకాలు వివరించారు. ఎంఈవో డి.సుబ్బారావు విద్యాశాఖ ప్రగతిని వివరించారు. జడ్పీటీసీ కడిమి రమేష్, ఈవోపీఆర్డీ ఎం.సరళకుమారి, డిప్యూటీ ఎంపీడీవో జి.వి.సత్యనారాయణ, జీలకర్రగూడెం సొసైటీ చైర్మన్ రేగుంట సురేష్, మండల పరిషత్ పరిపాలన అధికారి ఎస్.నాగ భ్రమర సత్యవేణి, సర్పంచ్‌లు కరిపోతు అనూషా భాగ్యరాజ్, గుండుగొలను సుబ్బారావు, దేవరపల్లి రామ్మోహన్ రావు, కార్యదర్శులు కె.నాగరాజు, రవినాయక్, జి.వి.రమేష్, కె.శ్రీను ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు : ఏఎస్పీ

ఏలూరు క్రైం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నియంత్రణకు హైవే పెట్రోలింగ్, మొబైల్ సిబ్బంది అప్రమత్తంగా విధులను నిర్వర్తించాలని ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు ఆదేశించారు. జిల్లాలోని నేషనల్ హైవే స్టేట్ హైవే పోలీస్ పెట్రోలింగ్ సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు.ఏఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారిపై వాహనాలు నిలుపుదల చేయకుండా చూడాలన్నారు. డ్రైవర్లకు రాత్రి 12 గంటల నుంచి తెల్లవారు జామున 5 గంటల వరకు ఫేస్ వాష్ చేయించాలన్నారు. పోలీస్ సిబ్బంది తమ విధులను సక్రమంగా, బాధ్యతగా నిర్వర్తించాలని, రహదారిపై ప్రయాణాలు సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్, భీమడోలు సీఐ యూజే విల్సన్, నిడమర్రు సీఐ ఎన్.రజనీ కుమార్ పాల్గొన్నారు.

చట్టం మనిషికి ఆయుధం వంటిది : రత్నప్రసాద్

పెదపాడు, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ తెలిపారు. పెదపాడు మండలం వట్లూరులోని డాక్టరు బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మానవ హక్కులు, చట్టంపై బుధవారం అవగాహన కల్పించారు. గురుకుల పాఠశాలలో నాణ్యమైన ఆహారం, మంచినీరు, విద్య, వైద్యం, రక్షణ వంటి సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మునేశ్వరరావు, రత్నరాజు, ఉమాదేవి, ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలి : చింతమనేని

దెందులూరు, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలన్నీ అర్హులకు అందించే బాధ్యత అధికారులపై ఉందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. గురువారం దెందులూరు ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి విజయరాజు, ఎంపీడీవో కె.వీరప్రతాప్ నాలుగు మండలాల అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం చింతమనేని మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఉగాది నాటికి ఉండ్రాజవరం, చల్లచింతలపూడి, తిమ్మనగూడెం, తాళ్లగోకవరం, జగన్నాథపురం, దర్మారావుపేట, దిబ్బగూడెం రోడ్లను పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గ యువత అధ్యక్షుడు మోత్కూరి నానిబాబు, పార్టీ మండల కార్యదర్శి నాగన బోయిన సత్యనారాయణ, వడ్డీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఘంటసాల వెంకటలక్ష్మి, నాయకులు యలమర్తి శ్రీనివాస్, ఇప్పిలి వెంకటేశ్వరరావు, కలపాల శ్రీహరి, పర్సా వెంకట్రావు, మహేశ్ యాదవ్, సంపంగ తిలక్, బోడేటి మోహన్‌బాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చింతమనేని

● దెందులూరు వీరమాచినేని కల్యాణ మండపంలో టీడీపీ దెందులూరు, పెదపాడు, ఏలూరు రూరల్, పెదవేగి నాలుగు మండలాల పార్టీ నాయకులు,కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ ప్రజలకు మంచి, చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. గత వైసీపీ హయాంలో గోనె సంచులు లేక రైతులు ఆందోళన చేశారని, ఇప్పుడు ఆ సమస్య లేదన్నారు. టీడీపీ నాయకులు కసుకుర్తి రామకృష్ణ, పర్వతనేని సుబ్బారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

పవర్ పెట్రోల్ ట్యాంకర్‌లో డీజిల్.. అమ్మకాలు నిలిపివేత

ద్వారకాతిరుమల, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల సొసైటీ బంక్‌లో పవర్ పెట్రోల్ ట్యాంక్‌లో ఆయిల్ ట్యాంకర్ సిబ్బంది పొరపాటున డీజిల్‌ను నింపారు. గత పదిరోజుల క్రితం వచ్చిన ఆయిల్ ట్యాంకర్ సంస్థకు చెందిన పవర్ పెట్రోల్ ట్యాంకర్‌లో పొరపాటున డీజిల్ 4,500 లీటర్లు కలిసింది. విషయం తెలిసిన వెంటనే పవర్ పెట్రోల్ సరఫరాను వినియోగదారులకు నిలిపివేశారు. ఇదంతా జరిగి పదిరోజులైంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

మార్పు కోసం..!

(7వ పేజీ తరువాయి)

పోలవరం, బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం మండలాల పరిధిలో 57 గ్రామాలను గుర్తించారు.

గుర్తించిన సారా రహిత గ్రామాలు : జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ శాఖ పరిధిలోని జంగారెడ్డిగూడెం మండలంలో 'బీ' కేటగిరి కింద మైసన్నగూడెం, పంగిడిగూడెం, పుట్లగట్లగూడెం, దేవులపల్లి, తిరుమలాపురం, 'సీ'కేటగిరి కింద పేరంపేట, లక్కవరం, చక్రదేవరపల్లి గ్రామాలను గుర్తించారు. కుక్కునూరు మండలంలో 'ఏ' కేటగిరిలో మారేడుబాక, శ్రీధర్‌వేలేరు, బంజరగూడెం, 'సీ' కేటగిరి కింద దాచారం, కొండపల్లి, ఉప్పేరు, చీరవల్లి గ్రామాలను గుర్తించారు. జీలుగుమిల్లి మండలంలో 'ఏ' కేటగిరి కింద ములగలం పల్లి, కామయ్యపాలెం, 'సీ' కేటగిరిలో పి.అంకంపాలెం గ్రామాలను గుర్తించారు. వేలేరుపాడు మండలంలో వసంతవాడ, బండ్లబోరు, యర్రబోరు గ్రామాలను 'ఏ'కేటగిరి కింద, వేలేరుపాడు, కన్నయ్యగుట్ట, రుద్రమకోట గ్రామాలను సీ-కేటగిరి కింద గుర్తించారు. పోలవరం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ కార్యాలయ పరిధిలోని పోలవరం మండలంలో 'ఏ' కేటగిరి కింద ఎల్ఎన్‌డీ పేట, కొమ్ముగూడెం, మెత్తప్పకోట, 'బీ'కేటగిరి కింద కుంకాల, కోయనాగంపాలెం, మన్నుగోపుల, జిల్లెళ్లగూడెం గ్రామాలు, సీ-కేటగిరి కింద పోలవరం, పట్టిసీమ గ్రామాలను గుర్తించారు. కొయ్యలగూడెం మండల పరిధిలో 'బీ'కేటగిరిలో గంగవరం, రాజవరం, సీ-కేటగిరిలో వేదాంతపురం, కన్నాపురం, ఎంపీడీపేట, గవరవరం, బోడిగూడెం, యర్రంపేట, సరిపల్లి, సీతంపేటలను గుర్తించారు. బుట్టాయిగూడెం మండల పరిధిలో 'ఏ'కేటగిరి కింద ముద్దప్పగూడెం, కొవ్వాడ, బుద్దులవారిగూడెం, కొల్లాయిగూడెం, టి.కట్టుపల్లి గ్రామాలు, 'బీ'కేటగిరి క్రింద రాజానగరం, యర్రయిగూడెం, లక్ష్మీపురం గ్రామాలు, సీ-కేటగిరి కింద డిప్పకాయలపాడు, కోయరాజమండ్రి, అంతర్వేదిగూడెం, రావిగూడెం, ముప్పినవారిగూడెం, రెడ్డిగణపవరం గ్రామాలను గుర్తించారు.

రూ.వంద చెల్లిస్తే..

(7వ పేజీ తరువాయి)

చేయాలి. వ్యవసాయ ఆస్తులకు సంబంధించిన అన్ని విభజన పత్రాలకు, రాతపూర్వకంగా మరణించినట్టు చెప్పబడిన పూర్వీకుల యజమానులు లేదా సహా పార్టనర్లను సూచించే పత్రాలకు కూడా వర్తిస్తాయి. జిల్లా వ్యాప్తంగా వారసత్వ ఆస్తులను రిజిస్ట్రేషన్లు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని జిల్లా రిజిస్ట్రార్ కె.శ్రీనివాసరావు తెలిపారు. రైతులకు చాలాకాలంగా ఆస్తుల పంపకం చేసుకోలేని వారికి నామినల్ ఖర్చుతోనే రిజిస్ట్రేషన్లు చేసుకునే మంచి అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు.

గోకులం షెడ్లు నిర్మించుకోండి

రైతులకు వ్యవసాయాధికారుల అవగాహన

ప్రయోజనాలు వివరిస్తున్న అధికారులు

ఏలూరు రూరల్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లకు సురక్షిత వసతి కల్పించేందుకు గోకులం షెడ్ల పథకాన్ని అమలు చేస్తోంది. మూగ జీవాలు ఎండకు ఎండకుండా, వానకు తడవకుండా ఉండేందుకు పెంపకందార్లకు గోకులం షెడ్ల పథకాన్ని ప్రారంభించింది. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు అమలు చేసిన పథకమే ఇది. ఇందులో భాగంగా ఏలూరు రూరల్ మండలంలో 12 గోకులం షెడ్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ(ఉపాధి హామీ పథకం) ద్వారా గోకులం షెడ్లను కేటాయించింది. వీటి కోసం పెంపకందారు కేవలం 10 శాతం ఖర్చు భరిస్తే చాలు.

రైతులు 10శాతం భరిస్తే చాలు..

పశువుల పెంపకం కోసం ప్రభుత్వం గోకులం షెడ్ల నిర్మాణ పథకాన్ని చేపట్టింది. దీనికయ్యే ఖర్చులో పాడి రైతులు పదిశాతం భరిస్తే చాలు మిగిలిన 90 శాతం మొత్తాన్ని నీటి యాజమాన్య సంస్థ భరిస్తుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరుతున్నారు. మండలంలో చాటపర్రు, మల్కాపురం, కాట్లంపూడి, జాలిపూడి, కేడీపురం గ్రామాల్లో మొదటి విడతలో 12 షెడ్లు కేటాయించారు. ప్రస్తుతం అందులో 10 పనులు పూర్తయ్యాయి. రెండో విడతగా మరో 2 షెడ్ల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. అందులో గుడివాక లంక, కోటేశ్వర దుర్గాపురం గ్రామాల్లో పురోగతిలో ఉన్నట్లు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో భాష తెలిపారు.

పాడి రైతులంతా వినియోగించుకోవాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం పశు సంవర్ధక శాఖ ద్వారా ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయి. రైతులకు సరైన అవగాహన లేక వాటిని వినియోగించుకోలేకపోతున్నారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయంతో పాటు వివిధ ఇతర మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచేందుకు కోసం పథకాలను అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా పాడి పశువులకు నిలువ నీడ దొరుకుతుంది. రైతులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మండల పశు సంవర్ధక శాఖ అధికారులు కోరుతున్నారు.



నిర్మాణం పూర్తయిన గోకులం షెడ్డు



వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

ఏజెన్సీలో వైద్య శిబిరాలు

పోలవరం, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): పోలవరం మండలంలో పాపికొండల నేషనల్ పార్కు అభయారణ్యంలో ఉన్న ఏజెన్సీ గ్రామాలైన మెత్తప్పకోట, ఉడతపల్లి ఏజన్సీ గ్రామాల్లో ఎల్.ఎం.డి.పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి వైద్యాధికారి నిఖిల్ మెడికల్ క్యాంపులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అంగన్వాడీలు, ప్రాథమిక పాఠశాలలలో విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను, గ్రామాల్లో రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ జారం సీతారామలక్ష్మి, మిడియం కన్నపరాజు, కాటాల వెంకటేశ్వరరావు, మిడియం పోసిరావు, తుమ్మల తమ్మిరెడ్డి, మడకం బుచ్చిరాజు పాల్గొన్నారు.

ఆదివాసీల కోసం సత్యాగ్రహ యాత్ర

కుక్కునూరు, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ఆదివాసీల కోసం సత్యాగ్రహ యాత్ర చేపట్టినట్టు జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర కోరారు. బుధవారం కుక్కునూరు మీదుగా ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర నిర్వహించారు. రాజ్యాంగ విరుద్ధంగా మెగా డీఎస్సీలో ఏజెన్సీకి నియమించిన గిరిజనేతర ఉపాధ్యాయులను వెనక్కి పంపించి ఆ పోస్టులను స్థానిక ఆదివాసీలతో భర్తీ చేయాలన్నారు. రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేసిన పోలవరం జిల్లాలో పోలవరాన్ని కలిపి కారం సమ్మన్నదొర జిల్లా అని పేరు పెట్టాలన్నారు. మాజీ సర్పంచ్ మడకం నాగేశ్వరరావు, మండకం చంద్రరావు, ఎంపీటీసీ చోడే సాదు, కోడే నాగరాజు, వెంకటేశ్, కంటిపల్లి రాజు పాల్గొన్నారు.

పాఠశాలకు పూర్వవిద్యార్థుల వితరణ

ఏలూరుటూటౌన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): సత్రంపాడు మోడల్ ప్రైమరీ పాఠశాలకు 1981వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు 20వేలు విలువ చేసే మైక్ సెట్టును అందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాల్మన్‌కు టీడీపీ నాయకులు అట్లూరి రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఏ పాఠశాలలో చదివి ఇక్కడే ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వేణుగోపాల్ ఆనందం వ్యక్తం చేశారు. మైక్‌సెట్టు బహూకరించిన దాతల్లో సత్యసాయి, శ్రీనివాసరావు, గంగరాజు, పి.చంద్రశేఖర్, అన్నపూర్ణ, విజయరామిరెడ్డి ఉన్నారు.

కట్టమంచి రామలింగారెడ్డికి నివాళి

ఏలూరు అర్బన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆంధ్రా విశ్వవిద్యాలయం తొలి ఉపకులపతి సర్ కట్టమంచి రామలింగారెడ్డి జయంతిని బుధవారం స్థానిక సి.ఆర్.ఆర్ అటానమస్ కళాశాలలో నిర్వహించారు. తొలుత కళాశాల ప్రాంగణంలో ఉన్న రామలింగారెడ్డి విగ్రహానికి సీఆర్ఆర్ విద్యా సంస్థల కార్యదర్శి డాక్టర్ మాగంటి ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రొఫెసర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కట్టమంచి రామలింగారెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలని అన్నారు. ప్రొఫెసర్ ఈశ్వర్ రెడ్డిని కళాశాల ప్రతినిధులు సత్కరించారు. కరస్పాండెంట్ డాక్టర్ విష్ణుమోహన్, ప్రిన్సిపాల్ రామరాజు, వైస్ ప్రిన్సిపాల్ విశ్వేశ్వరరావు, తెలుగు హెచ్‌వోడీ డాక్టర్ మేడసాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌లో భూమి కోల్పోయిన

అందరికీ నగదు చెల్లిస్తున్నాం

జీలుగుమిల్లి, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి):ఎన్‌హెచ్ రోడ్డు నిర్మాణ పనుల్లో సమస్యల్ని పరిష్కరిస్తున్నట్టు ఎన్‌హెచ్, రెవెన్యు అధికారులు పేర్కొన్నారు. ఇటీవల జీలుగుమిల్లి వయా బుట్టాయగూడెం పోలవరం మండలాల్లో కొత్తపట్టిసీమ వరకు సుమారు 40కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేపట్టారు. 42 హెక్టార్లకు సంబంధించి రోడ్డు నిర్మాణంలో భూముల్ని కోల్పోయే లబ్ధిదారులకు నష్టపరిహారంగా నగదు చెల్లించాల్సి ఉందని, వీరిలో మూడు మండలాలకు సంబంధించి మొత్తం 230మంది ఉన్నారన్నారు. ఆయా భూములకు సంబంధించి 30 హెక్టార్లకు ఇప్పటికే నగదు చెల్లింపులు అయిపోయాయని, ఎన్‌హెచ్ అధికారి ఆర్.పోతురాజు చెప్పారు. భూముల విషయంలో సమస్యలు ఉన్నవారితో నేరుగా చర్చిస్తున్నట్టు తెలిపారు.

టీ-20 సిరీస్ అంపైర్‌గా నాగేంద్రసింగ్



ఏలూరు రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఝార్ఖండ్ రాజధాని రాంచీలో ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు భారత్, నేపాల్ మధ్య జరిగే టీ-20 అంతర్జాతీయ దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్‌కు ఏలూరు శ్రీరామ్‌నగర్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రధానోపాధ్యాయుడు ఆర్.నాగేంద్రసింగ్ అంపైర్‌గా ఎంపియ్యారు. ఈమేరకు దివ్యాంగుల క్రికెట్ బోర్డు ప్రధాన కార్యదర్శి హరోన్ రషీద్ ఉత్తర్వులు జారీ చేశారు. అంపైర్‌గా ఎంపికైన సింగ్‌ను పలువురు అభినందించారు. గురువారం రాంచీ బయల్దేరి వెళ్తున్నట్లు సింగ్ తెలిపారు.

పంట కాల్వల్లో పూడికతీత ప్రారంభం

దెందులూరు, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): పోతునూరు, ఉండ్రాజవరం, కేథవరం ప్రాంతాల్లో వరి రైతులకు సాగు నీటి ఇబ్బందులు లేకుండా పోతునూరు కాలువ మరమ్మతులు నిర్వహిస్తున్నామని పోతునూరు సాగు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు చలసాని రాంబాబు తెలిపారు. బుధవారం ఉండ్రాజవరం నుంచి కాలువ మరమ్మతుల పనులను రైతులతో కలిసి రాంబాబు ప్రారంభించారు. వారితో పాటు టీడీపీ గ్రామాధ్యక్షుడు నున్న లక్ష్మణ్, బ్యాంక్ అధ్యక్షుడు బోడేటి మోహన్‌బాబు, తలారి ధన్యకుమార్, డొక్కు వెంకటేశ్వరరావు, బాయి రాంప్రసాద్ ఉన్నారు.



ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి : చంటి

ఏలూరుటూటౌన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించినట్టు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను గాలికి వదిలేసిందని అన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారానికి అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నట్టు తెలిపారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పేకాట కేసులో ముగ్గురి అరెస్టు

లింగపాలెం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ధర్మాజీగూడెం ఎస్ఐ కె.వెంకన్న తెలిపారు. ధర్మాజీగూడెంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారంటూ సమాచారం అందడంతో దాడిచేసి ముగ్గురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.1610 నగదు, స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు.

నూతన వధూవరులకు సాయం

కొయ్యలగూడెం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): పెళ్లి చేసుకున్న పేద జంటలకు రూ.10వేలు ఆర్థిక సాయం అందిస్తున్న రామానుజపురం సర్పంచ్ దంపతులు అడపా నాగలక్ష్మి, రాంబాబులు తెలిపారు. బుధవారం కాకర్లపాటి డానియేలు కుమార్తె దివ్యపెళ్లికి రూ.10 వేలు కానుక కింద సాయం అందజేశారు. సర్పంచ్ పదవి చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 49 మందికి రూ.10 వేలు చొప్పున అందజేశామన్నారు. తమ గ్రామంలో పెళ్లి చేసుకున్న పేదలకు తనవంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రతి ఒక్కరూ సోలార్ పెట్టుకోవాలి

కొయ్యలగూడెం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సోలార్ విద్యుత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ఎర్రంపేటలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారని గ్రామంలోని విద్యుత్ వినియోగదారులంతా సోలార్ పెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీ కూడా అందిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, సర్పంచ్ ఏసురత్నం, జనసేన మండలాధ్యక్షుడు తోట రవి, సొసైటీ అధ్యక్షుడు దుగ్గిరాల బోసు, శ్రీను, కూటమి నాయకులు పూర్ణ, కామిశెట్టి సత్తిబాబు, మాదేపల్లి శ్రీను పాల్గొన్నారు.



వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

కార్మిక శాఖ కార్యాలయం వద్ద ఇఫ్టూ ధర్నా

ఏలూరుకార్పొరేషన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పరిరక్షించాలని, బోర్డులో ఉన్న పథకాలను అమలు చేయాలని కోరుతూ ఇఫ్టూ అనుబంధ సంస్థ ఏపీ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ డీసీఎల్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇఫ్టూ నాయకులు డీసీఎల్ శ్రీనివాస్‌కు అందజేశారు. ఇఫ్టూ నాయకులు మాట్లాడుతూ బోర్డులో ఉన్న ప్రకారం పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇఫ్టూ నాయకులు బి.సోమయ్య, కాకర్ల శ్రీనివాస్, నౌడు నెహ్రూబాబు,లొట్ల సత్యనారాయణ, చంద్రశేఖర్, బగాది రమణ, ప్రతాప్ పాల్గొన్నారు.

ధాన్యం సంచుల కొరత తీరింది

చింతలపూడి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధాన్యం ఎగుమతికి సంచుల కొరత తీరింది. మండల వ్యవసాయ శాఖ అధికారుల సహకారంతో 15 వేల సంచులు రావడంతో రైతు సేవా కేంద్రాల్లో కొరత ఉన్న చోట్ల సరఫరా చేశారు. మండలంలో ప్రధాన పంట వరి సాగు అధికంగా ఉంది. ఈ ఏడాది 15 వేల ఎకరాలకు వరి నాట్లు వేశారు. ఇప్పటివరకు 90 శాతం వరి కోతలు పూర్తయ్యాయి. 20 వేల టన్నులు ధాన్యం ఎగుమతి చేశారు. మండలంలో ఎండపల్లి, శివపురం, పోతునూరు గ్రామాల్లో ఇంకా ప్రాంతాల్లో కోతలు చేపట్టాల్సి ఉంది. తుఫాన్ భయం లేక పోవడంతో వరి కోతలు కొనసాగుతున్నాయి. ధాన్యం ఆరుదలకు వాతావరణం అనుకూలంగా ఉందని రైతులు చెబుతున్నారు.



రహదారికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు


రహదారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

కొయ్యలగూడెం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): రహదారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చిర్రి బలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్‌లు అన్నారు. బుధవారం మండలంలోని బయ్యన్నగూడెం నుంచి సరిపల్లె మీదుగా రేగులగుంట వెళ్లే ఆర్అండ్‌బీ రహదారికి ఆయన శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం నుంచి రూ.3 కోట్లు నిధులు ఈ రహదారికి మంజూరయ్యాయన్నారు. జిల్లా జనసేన నాయకులు కరాటం సాయిబాబు, గడ్డమనుగు రవికుమార్, టీడీపీ మండలాధ్యక్షుడు పారేపల్లి రామారావు, జనసేన పార్టీ మండలాధ్యక్షుడు తోట రవి, సొసైటీ అధ్యక్షుడు మద్దు బాలనాగేశ్వరరావు, సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి, బీజేపీ నాయకులు నిర్మల కిషోర్ పాల్గొన్నారు.

ల్యాబ్, డిజిటల్ లెర్నింగ్ సెంటర్ల ప్రారంభం

బూసరాజుపల్లి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 1.50 కోట్లతో ఏర్పాటు చేసిన ల్యాబ్, డిజిటల్ లెర్నింగ్ సెంటర్లను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను మార్చే సాంకేతిక విద్యపై అవగాహన అవసరమని అన్నారు.ఏజెన్సీలో విద్యారంగ అభివృద్ధికి సేవా సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నాయకులు పీవో కె.రాములు నాయక్, కరాటం సాయిబాబా, గడ్డమణుగు రవికుమార్, మెట్ట బుచ్చిరాజు, సి.హెచ్.సుబ్రహ్మణ్యం, రోటరీ, రెడ్డి ల్యాబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



ఏలూరు రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): టీడీపీ నాయకులు పిలగల ప్రకాష్ తల్లిదండ్రులు పిలగల మావుళ్ళమ్మ, గంగరాజు వర్ధంతి సందర్భంగా మాదేపల్లి ప్రేమాలయంలో వృద్ధులకు ఒక రోజు అన్నదానం నిర్వహించారు. తల్లి, తండ్రి జ్ఞాపకార్థం ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రకాష్ తెలిపారు. అరుణాదేవి, ప్రవీణాదేవి పాల్గొన్నారు.

రైతుల పంటలకు మద్దతు ధర కల్పించాలి : సీపీఐ



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చింతలపూడి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర పిలుపులో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి టి.బాబు మాట్లాడుతూ నిబంధనలు సడలించి పంటలకు మద్దతు ధర ఇవ్వాలన్నారు. అమెరికా విధించిన సుంకాలను రద్దు చేయించేలా కేంద్రం కృషి చేయాలన్నారు. ధర్నాలో నాయకులు డి.కృష్ణ, కంచర్ల గురవయ్య, ఎస్.కె.కాలేషా, పి.సోమశేఖర్ పాల్గొన్నారు.

● బుట్టాయగూడెం: రైతులు పండిస్తున్న అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని బుధవారం సీపీఐ నాయకులు తహసీల్దార్ పి.వి.చలపతి రావుకు వినతిపత్రం అందజేశారు. మండల కార్యదర్శి చోడెం దుర్గ మాట్లాడతూ హామీల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ధర్నాలో నాయకులు బేతి కిషోర్, తెల్లం మునేశ్వరరావు, కుర్సం రవీంద్ర, చోడెం గణేష్, బుద్దుల ముత్యాలమ్మ, బత్తిన సింగారమ్మ, చోడెం రమణ, అప్పలస్వామి పాల్గొన్నారు.

జాయింట్ డైరెక్టర్‌కు వినతిపత్రం..

● ఏలూరుకార్పొరేషన్:జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్, సీపీఐ ఏలూరు జిల్లా కార్య దర్శి మన్నవ కృష్ణచైతన్య, బండి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ ధాన్యం, మొక్కజొన్న, పత్తి పంటలను మద్దతు ధరలకు కొనుగోలు చేయాలన్నారు. కార్మిక సంఘ నాయకులు ఉప్పులూరి హేమశంకర్, అడ్డగర్ల లక్ష్మీ ఇందిర, మా వూరి విజయ, కొండేటి బేబి, కొల్లూరి సుధారాణి, బళ్ళ కనక దుర్గారావు, గొర్లి స్వాతి, కొండేటి రాంబాబు, కౌన్సిల్ సభ్యు లు భజంత్రీ శ్రీను, ఎం.కె.హకీం, వీరమల్లు దత్తాత్రేయ, ఏఐటీయుసీ నాయకులు రెడ్డి శ్రీనివాస డాంగే, షరీఫ్, నరేష్, వినోద్, లక్ష్మీభవాని పాల్గొన్నారు.

కేంద్ర మంత్రుల దృష్టికి సమస్యలు

ఏలూరుటూటౌన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నట్టు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ తెలిపారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎంపీ మహేశ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం వినియోగించుకుంటున్నట్టు తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కారిని కలిసి జంగారెడ్డిగూడెం, ఏలూరు జాతీయ రహదారిగా గుర్తించాలని కోరారు. కొవ్వూరు, భద్రాచలం, రైల్వే లైన్ డీపీఆర్‌ను ఆమోదించి త్వరగా పనులు చేపట్టాలని రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ని కలిసి విజ్ఞప్తి చేశారు. ముడిపామాయిల్ పై దిగుమతి సుంకాన్ని 10 శాతం పెంచాలని కేంద్ర వాణిజ్య మంత్రిని కోరారు. ఏలూరు, కొత్తూరు జూట్‌మిల్లు ఉద్యోగులకు రావల్సిన ఈఎస్ఐ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఏలూరుకు త్వరలో మరో నాలుగు ఆర్వోబీలు మంజూరు చేయనున్నాయన్నారు.

13న మండల సమావేశం

టి.నరసాపురం, డిసెంబరు 10,(ఆంధ్రజ్యోతి): మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 13న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి.మణి కుమారి బుధవారం తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దారబోయిన లక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. సమావేశానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆయా శాఖల ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు.

ఏలూరు రూరల్ మండలంలో..

ఏలూరురూరల్, డిసెంబరు 10,(ఆంధ్రజ్యోతి): ఏలూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు అధ్యక్షతన గురువారం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నాగరాజు కుమారి తెలిపారు. సమావేశానికి మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని సూచించారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. అధికారులు తమ అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో హాజరుకావాలన్నారు.

నేడు మెగా జాబ్ మేళా

నిడమర్రు, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ జాబ్ మేళాలో 14 కంపెనీలు పాల్గొని 1,110 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహణలో ఉదయం 9నుంచి ఈ జాబ్ మేళా జరుగుతుందని అర్హత గల యువకులు ఈ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలన్నారు.

13న గంగానమ్మ నగర సంచారం

ఏలూరుకార్పొరేషన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): స్థానిక తూర్పు వీధిలోని గంగానమ్మ జాతర మహోత్సవాల్లో భాగంగా బుధవారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తి సంకీర్తనలు ఆలపించి భజనలు నిర్వహించారు.కమిటీ అధ్యక్షులు వంకినేని భాను ప్రకాష్, జిల్లెళ్లమూడి నరసింహారావు, మాజీ కార్పొరేటర్ మారం హనుమంతరావు బృందం భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు. నగరంలో జాతరల నేపథ్యంలో తూర్పు వీధిలో జరుగుతున్న జాతరలో భాగంగా ఈ నెల 13న గజ్జలవారిచెరువు వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద బయల్దేరి నగర సంచారం చేసి బోసు బొమ్మ వంకినేని వారివీధి నుంచి అమ్మవారి గుడికి 14వ తేదీ రాత్రి మేడలో ప్రవేశ పెడతారని జాతర నిర్వాహకులు వంకినేని భాను ప్రకాష్, జి.నరసింహారావులు తెలిపారు.

ముగ్గురు అధికారులకు పదోన్నతి

కామవరపుకోట, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కామవరపుకోట మండలంలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులకు పదోన్నతి కల్పిస్తూ ఇతర ప్రాంతాలకు బదిలీ చేసినట్టు కామవరపుకోట ఎంపీడీవో బి.శ్రీనివాసులు తెలిపారు. కె.ఎస్.రామవరం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న జి.వి.సత్యనారాయణ కామవరపుకోట మండల పరిషత్ డిప్యూటీ ఎంపీడీవోగా బదిలీ చేశారు. గుంటుపల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న బి.రత్నకుమారిని జీలుగుమిల్లి డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతితో బదిలీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె.వి.వి.రాంబాబును నల్లజర్ల డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేశారు. దీంతో వారు రిలీవ్ అయ్యి బదిలీ అయిన స్థానాలకు వెళ్లారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

చింతలపూడి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ఆర్.సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని రాఘవాపురం ఆదర్శ విద్యానికేతన్‌లో సుమారు 250మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ సురేష్ మాట్లాడుతూ పిల్లలకు సీజన్‌లో వచ్చే సమస్యలపై సకాలంలో పరీక్షలు చేయించాలన్నారు. గ్రామంలోని పలువురు పిల్లలు కూడా ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరాన్ని సొసైటీ అధ్యక్షులు మాటూరి వెంకట్రామయ్య ప్రారంభించగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవితేజ, బొంతు లక్ష్మీ పర్యవేక్షించారు.

శ్మశానవాటిక ఆధునికీకరణ

నిడమర్రు డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): దాతల సహకారంతో శ్మాశాన వాటికలను అభివృద్ధి చేయడం అభినందనీయమని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు కొనియాడారు. బుధవారం ఉంగుటూరు మండలం యర్రమల్ల గ్రామంలో దాత పిచ్చుకల సూరన్న - శేషమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకటేశ్వరరావు-పద్మావతి దంపతుల హిందూ శ్మశానవాటికను ఆధునీకరించారు. ఎమ్మెల్యే ధర్మరాజు పెద్దలతో కలిసి శ్మశానవాటికను ప్రారంభించి అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు.

పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు

కలిదిండి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పోటీ పరీక్షలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై వి.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కలిదిండి గ్రంథాలయంలో ఇంటర్ విద్యార్థులకు పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు జనరల్ స్టడీస్, అర్థమెటిక్, రీజనింగ్ ప్రాముఖ్యతపై వివరించారు. గ్రంథాలయాల్లో జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు చదవటం వల్ల పోటీ పరీక్షలకు ఉపయోగపడుతుందన్నారు. గ్రంథాలయాధికారి రమేశ్‌బాబు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

నూజివీడు టౌన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): నూజివీడు బి. ఫార్మసీ కళాశాలలో బుధవారం రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరుణ్ మోటార్స్, మారుతి డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ కంట్రోల్, ట్రాఫిక్ సేఫ్టీ, సేఫ్టీ డ్రైవింగ్ అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రైవింగ్ స్కూల్ మేనేజర్ సౌరబ్ రత్వాల్, కళాశాల చైర్మన్ మేడ మోహనరావు, ప్రిన్సిపాల్ జి. సుబ్బారావు పాల్గొన్నారు.



స్త్రీ శక్తా... మజాకా!

స్త్రీ శక్తి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణంతో పురుషులకు చోటు దక్కడం లేదు. ఏ స్టేజి దగ్గర ఆగినా మహిళలు గుమిగూడి బస్ ఎక్కుందుకు పోటీ పడుతున్నారు. బస్సు దిగేందుకు కూడా ప్రయాణీకులకు అవకాశం ఉండడంలేదు. మంగళవారం బంటుమిల్లి - గుడివాడ బస్సు ఏలూరు జిల్లా ముదినేపల్లిలో గురజ రోడ్డు వద్దకు రాగా పెద్ద సంఖ్యలో మహిళలు బస్ ఎక్కేందుకు పోటీ పడడం కనిపించింది. బస్సు దిగే మహిళలు తొక్కిసలాటలో నలిగిపోయారు. మహిళల పరిస్థితి ఇలా ఉంటే పురుషుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. మహిళలు ఎక్కాకే పురుషులు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంత మంది పురుషులు మెయిన్ డోర్ నుంచి వెళ్లడం సాధ్యంకాక కిటికీల నుంచే లోపలికి ఎక్కేశారు. పిల్లల్ని కూడా కిటికీల నుంచి బస్సులోపలికి పంపించే పరిస్థితి ఏర్పడింది. దాదాపు గుడివాడ బస్టాండు, ముదినేపల్లి, సింగరాయపాలెం, బంటుమిల్లిలో నిత్యం ఇదే పరిస్థితి. బస్సుల సంఖ్యను పెంచితేనే ఉచిత ప్రయాణం సాఫీగా సాగుతుందని ప్రయాణీకులు అంటున్నారు.

-ముదినేపల్లి

ఎరువుల విక్రయాలు నిలుపుదల



కైకలూరు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎరువుల నిల్వలపై ఎప్పటి కప్పుడు స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఏడీఏ బుజ్జిబాబు అన్నారు. బుధ వారం కైకలూరులో ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఒక దుకాణంలో ఫారం జీరో లేనందున 14.8 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. ఎరువుల విక్రయాలు ప్రభుత్వ నిబంధనలు, సూచించిన ధరలకు జరగాలని లేకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల వ్యవసాయ అధికారి ఆర్. దివ్య, సిబ్బంది పాల్గొన్నారు.



కలిదిండి: కలిదిండి, కోరుకొల్లులో బుధవారం వ్యవసాయాధికారులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. రూ.లక్షా 79 వేల 130 విలువ గల 12 టన్నులు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎరువుల బస్తాల ఎంఆర్‌పీ ప్రింట్ లేకుండా పన్నుతో వేయడంతో వాటి అమ్మకాలను నిలుపుదల చేశారు. జంగారెడ్డిగూడెం వ్యవసాయ శాఖ ఏడీఏ గంగా బుజ్జి, మండల వ్యవసాయాధికారి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం తొలగించాలని ఆందోళన



కైకలూరు, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కాలనీకి వెళ్ళే రహదారి మలుపులో అక్రమంగా నిర్మించిన పాకను తక్షణమే తొలగించాలని గ్రామస్థులు ఆందోళన చేశారు. బుధవారం శీతనపల్లి ఎస్సీ కాలనీకి వెళ్లే ఎస్-టర్నింగ్ వద్ద అక్రమంగా పాక నిర్మించగా, దీనిపై సర్పంచ్, గ్రామ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడంతో శీతనపల్లి-వదర్లపాడు ఆర్అండ్‌బీ రహదారిపై బైక్‌లను అడ్డుపెట్టి రాకపోకలను నిలిపివేసి గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. పాకను తొలగించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



పోలవరంలో టీడీపీ నాయకులతో పరిశీలకులు

టీడీపీకి మెజారిటీ తేవటమే లక్ష్యం

చాట్రాయి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): వచ్చే అన్ని ఎన్నికల్లోను ప్రతి పోలింగ్ బూత్‌లో టీడీపీకి మెజారిటీ వచ్చేలా శ్రేణులు సమన్వయంతో పని చెయ్యాలని పార్టీ పరిశీలకులు, ఏలూరు డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, రూరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పెద్దిబోయన శివప్రసాద్, ఏలూరు టౌన్ పార్టీ కార్యదర్శి రెడ్డి నాగరాజు కోరారు. గత సార్వత్రిక ఎన్నికల్లో మండలంలోని పోలవరం, పోతనపల్లి, చిత్తపూరు గ్రామాల పరిధిలో 22, 23, 24, 32, 42 పోలింగ్ బూత్‌లలో టీడీపీ తక్కువ ఓట్లు రావటానికి కారణాలు తెలుసుకొని, అక్కడ పార్టీని బలోపేతం చెయ్యాలని అధిష్టానం పరిశీలకులను పంపింది. పరిశీలకులు బుధవారం ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పరిస్థితులు అడిగి తెలుసుకొని, పార్టీ బలోపేతానికి సూచనలు చేశారు. పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, తేళ్ళూరి శేఖర్, క్లస్టర్ ఇన్ చార్జిలు ఉయ్యాల దిలీప్, యర్రా రాజాబాబు, టీడీపీ నాయకులు చిట్టిబాబు, రామదాసు, సుబ్బారావు, వెంకటేశ్వరరావు, జయరాజు పాల్గొన్నారు.

సంక్రాంతికి వచ్చేశాం..!



చాట్రాయి: గ్రామాలో గంగిరెద్దుల సందడి మొదలు కావటంతో సంక్రాంతి శోభ సంతరించుకుంది. అయ్యగారికి దణ్ణం పెట్టు, అమ్మ గారికి దణ్ణం పెట్టు, మీ ఇల్లు పాడి పంటలతో చల్లంగా ఉండాలి అని గంగిరెద్దుతో ఇంటి ముందు ఆడించి ఇచ్చిన సొమ్ము పుచ్చుకుంటున్నారు గంగిరెద్దును ఆడించే వారు. గంగిరెద్దు తమ ఇంటి ముందుకు వస్తే శుభం కలుగుతుందని గ్రామీణుల విశ్వాసం. అందుకే లేదనకుండా దర్మం చేస్తారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	149, 158, 169
చికెన్ విత్ స్కిన్	284
చికెన్ స్కిన్‌లెస్	294
నెక్ కోడి గుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ.475	



ముసునూరులో సీడ్ మొక్క జొన్నపంట

సీడ్ మొక్కజొన్న వైపు.. రైతుల చూపు

» తగ్గిన నాటు పొగాకు విస్తీర్ణం
» బాండ్ ష్యూరిటీ ఇవ్వని సీడ్ కంపెనీలు
» తప్పనిసరిగా తీసుకోవాలన్న అధికారులు

ముసునూరు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలో రబీ సీజన్‌లో సీడ్ మొక్కజొన్న పంట సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అధిక విస్తీర్ణంలో సీడ్ మొక్కజొన్న పంట సాగవుతోంది. దీంతో నాటు పొగాకు సాగు బాగా తగ్గింది. వివిధ సీడ్ కంపెనీలు టన్ను మొక్కజొన్న రూ. 35 వేల నుంచి 48 వేల వరకు ధర నిర్ధారించడంతో పలు గ్రామాలల్లో విత్తనాల సాగు ప్రక్రియ ఇంకా వేగంగా కొనసాగుతోంది. దీనికి తోడు సీడ్ కంపెనీల యాజమాన్యం పెట్టుబడి కింద ఎకరానికి ముందుగానే రూ. 30 వేల నుంచి 50 వేల వరకు రైతుల ఖాతాల్లో జమ చేస్తుండటంతో బిందు సేద్యం ద్వారా సీడ్ మొక్కజొక్క సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటి వరకు సూమారు 3 వేల ఎకరాల్లో సీడ్ మొక్కజొన్న విత్తనాలు నాటడం పూర్తయిందని, ఇంకా పెరుగుతుందని వ్యవసాయ అధికారులు చెబుతు న్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది సుమారు 1200 ఎకరాల్లో అదనంగా సీడ్ మొక్కజొన్న సాగు ఉంటుందని అధికారులు తెలిపారు. అలాగే గత రబీ సీజన్‌లో నాటు పొగాకు 780 ఎకరాల్లో సాగు అయిందని, ఈ ఏడాది సగం పైగా పొగాకు సాగు తగ్గినట్లు అధికారులు చెప్పారు.

బాండ్ ష్యూరిటీ ఇవ్వని కంపెనీలు...

కంపెనీల యాజమాన్యం మాత్రం ఒక ఎకరానికి మూడు నుంచి ఐదు టన్నుల వరకు దిగుబడి వస్తుందని రైతులకు నోటి మాట చెప్పడం తప్ప బాండ్ రాసిన దాఖలాలు మండలంలో ఎక్కడా లేవు. కంపెనీల యాజమాన్యం నుంచి బాండ్ ష్యూరిటీ తీసుకున్నాకే విత్తనాలు పెట్టాలని వ్యవసాయ అధికారులు రైతులకు చెబుతున్నప్పటికీ, రైతులు ష్యూరిటీ లేకపోయినా సీడ్ మొక్కజొన్న సాగు చేస్తున్నారు. మొక్కజొన్న సాగు బాగుంటే పర్వాలేదు. ఏదైనా తేడా వస్తే యాజమాన్యం రైతులకు పరిహారం చెల్లించేందుకు ముందుకు రాని పరిస్థితులు ఉన్నాయి.

లిఖితపూర్వకంగా అగ్రిమెంట్లు చేసుకోవాలి...



మండలంలో సీడ్ మొక్కజొన్న విత్తనాలు సాగు చేసే ప్రతి రైతు సంబంధిత సీడ్ కంపెనీ యాజ మాన్యంతో దిగుబడిపై లిఖిత పూర్వకంగా అగ్రి మెంట్లు చేసుకోవాలి. ఈ ప్రక్రియ చేసుకోకుండా విత్తనాలు పెడితే కంపెనీలు చెప్పిన దిగుబడి కన్నా తక్కువ దిగుబడి వస్తే, నష్ట పరిహారం చెల్లింపుల్లో సీడ్ కంపెనీలు ఇబ్బందులకు గురిచేస్తాయి. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతారు.

- ఎ.చాముండేశ్వరి, మండల వ్యవసాయ అధికారి, ముసునూరు మండలం



సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ వినూత్న

పరిశ్రమల్లో సేఫ్టీ ఆఫీసర్లను నియమించాలి : సబ్ కలెక్టర్

నూజివీడు టౌన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పరిశ్రమల్లో విధిగా సేఫ్టీ ఆఫీసర్లను నియమించాలని నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న అన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నూజివీడు డివిజన్ స్థాయి ఎల్‌సీజీ (లోకల్ క్రైసిస్ గ్రూప్) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూజివీడు డివిజన్ పరిధిలో ఉన్న ఆరు పరిశ్రమల్లో ఉత్పన్నమయ్యే రసాయనాలను ఏ విధంగా నియంత్రిస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న చర్యలపై వచ్చే సమావేశంలో ఫోటోలతో సహా నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే పరిశ్రమల్లో ఉత్పన్నమయ్యే రసాయనాల ప్రభావం ఎక్కడ వరకు ఉంటుందో సమీప గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పరిశ్రమల వద్ద మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు. సెల్‌ఫోన్ ప్రొవైడర్లతో మాట్లాడి ప్రమాదాలు జరిగినప్పుడు సంబంధిత సమాచారం సమీప ప్రాంతాలలో మెసేజ్ రూపంలో వెళ్ళేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్, ఫైర్, ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ నిర్ణీత సమయంలో ఆరు నెలలకోసారి విధిగా పరిశ్రమలను తనిఖీ చేయాలన్నారు. జిల్లా పరిశ్రమల ఇన్‌స్పెక్టర్, నూజివీడు డివిజన్ పరిధిలోని తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

జనవాణిలో వృద్ధురాలి ఫిర్యాదుపై స్పందించిన అధికారులు

ముదినేపల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లిలో తనకు 13 ఏళ్ల క్రితం ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలం పట్టాను తన చిన్న కుమారుడు తారుమారు చేయడంతో తాను ఇల్లు లేక ఆశ్రయం కోల్పోయానని ఆ గ్రామానికి చెందిన డి. కోటేశ్వరమ్మ అనే వృద్ధురాలు మంగళవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జనవాణిలో ఇచ్చిన ఫిర్యాదుపై రెవెన్యూ అధికారులు స్పందించారు. జనసేన కార్యాలయం నుంచి అందిన సమాచారం మేరకు దీనిపై విచారణ జరపాలని ఏలూరు ఆర్డీవో ఆదేశాలతో బుధవారం ముదినేపల్లి తహసీల్దార్ లతీఫ్ పాషా కోటేశ్వరమ్మను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం తాను నివసించేందుకు ఇల్లు లేక అంగన్‌వాడీ కేంద్రం వరండాలో ఉంటున్నానని ఆమె తెలపగా పట్టా విషయం ఆర్డీవో పరిశీలనలో ఉందని అప్పటి వరకూ అదే స్థలంలోని షెడ్డులో నివసించాలని వృద్ధురాలికి తెలిపారు. పట్టా సమస్య త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



కుళాయిల ద్వారా వస్తున్న నీరు

కలుషిత నీటి సరఫరా

స్వచ్ఛమైన నీరివ్వాలని గ్రామస్థుల వినతి

ముదినేపల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పెనుమల్లి గ్రామంలోని పంచాయతీ మంచినీటి చెరువు కలుషితమైంది. చెరువులోని నీరు రంగుమారి సాధారణ వినియోగానికి కూడా పనికి రాని పరిస్థితి. ఫిల్టర్ బెడ్లు పనిచేయక పోవడంతో చెరువులోని రంగుమారిన నీటిని యథాతథంగా కుళాయిలకు సరఫరా చేస్తుండటం గ్రామస్తులకు ఆందోళన కలిగిస్తున్నది. క్లోరినేషన్ చేసి సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు కాగిత నాగేంద్రం, అనగాని రామకృష్ణ మాట్లాడుతూ పంచాయతీ చెరువులో రంగు మారి మురికిగా ఉన్న నీటిని కుళాయిలకు సరఫరా చేస్తున్నారని, దీనివల్ల అంటువ్యాధులు, అనారోగ్యాలు వస్తాయని భయమేస్తున్నదన్నారు. ఫిల్టర్ బెడ్లను బాగు చేయించి స్వచ్ఛమైన నీటిని వదలాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శి వివరణ

పెనుమల్లిలో పంచాయతీ పంచాయతీ మంచినీటి చెరువును బాగు చేయించేందుకు, నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్టు పెనుమల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

రహదారుల నిర్మాణంతో రాష్ట్రం ముందడుగు : మంత్రి సారథి

ముసునూరు, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): రహదారుల నిర్మాణంతో రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగు వేసిందని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం ముసునూరులో యాదవులు కమ్యూనిటీ హాలు, ముసునూరు, గుళ్ళపూడిలో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణం, జలజీవన్ మిషన్ పథకంలో రూ. 59 లక్షల నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలో కూటమి ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించిదని, రానున్నవి అన్ని మంచి రోజులేనని అన్నారు. నియోజకవర్గంలో రూ. 1.54కోట్లుతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. బహుళ జాతి సంస్థల రాకతో రూ. 16లక్షల కోట్లు పెట్టుబడులతో నిరుద్యోగ యువతకు సుమారు 7 లక్షల ఉద్యోగాల కల్పనతో దేశంలోనే కూటమి ప్రభుత్వం నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. 3 లక్షల ఇళ్ళ నిర్మాణం, ఉచిత దీపం పథకంతోపాటు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వం ఎంతో ప్రగతిని సాధించిదన్నారు. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్‌గా అమలు చేసి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి అన్నారు. ముసునూరు పీహెచ్‌సీని మంత్రి పరిశీలించగా వైద్యులు సమస్యలు తెలపడంతో మంత్రి సానుకూలంగా స్పందించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు, మండల టీడీపీ అధ్యక్షులు గద్దె రఘుబాబు, నియోజకవర్గ తెలుగుయువత కార్యదర్శి కొండేటి ఉదయ్ కిరణ్, ఉప సర్పంచ్ తోట శ్రీనివాసరావు, యువనేత తుల్లిమెల్లి రంగరావు, మాజీ అధ్యక్షులు దేవినేని డలరాం, గ్రామ ప్రముఖులు దేవినేని వరప్రసాదరావు, చలసాని కుటుంబరావు, పీఏసీయస్ అధ్యక్షులు, గ్రామ టీడీపీ అధ్యక్షులు, యాదవ సంఘం నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ముసునూరులో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి పార్థసారథి



నూజివీడులో మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రావణి



కలిదిండిలో మాట్లాడుతున్న న్యాయమూర్తి లక్ష్మి

మన హక్కుల కోసం ప్రశ్నించాలి

నూజివీడు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నూజివీడు శారద డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రావణి మాట్లాడుతూ ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నించే హక్కు మనకు రాజ్యాంగం కల్పించిందన్నారు. అన్యాయం ఎక్కడ జరిగినా ప్రశ్నించినప్పుడే మనకి న్యాయం జరుగుతుందన్నారు. మాజీ బార్ ప్రెసిడెంట్ సత్యప్రకాష్, అడ్వకేట్ ఎస్‌కేడి ప్రసాద్, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

మానవ హక్కులపై అవగాహన ఉండాలి

కలిదిండి: మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సీనియర్ సివిల్ జడ్జి వి.లక్ష్మి తెలిపారు. బుధవారం కలిదిండి సుగుణ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి మాట్లాడుతూ హక్కులకు భంగం వాటిల్లితే మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే వారి జీవితం నాశనం అవుతుందన్నారు. న్యాయవాదులు ప్రసన్నకుమార్, పవన్‌కుమార్, కళాశాల చైర్మన్ కే.రాజమణి, ప్రిన్సిపాల్ టి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మార్పు కోసం..!

(7వ పేజీ తరువాయి)

పోలవరం, బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం మండలాల పరిధిలో 57 గ్రామాలను గుర్తించారు.

గుర్తించిన సారా రహిత గ్రామాలు..

జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ శాఖ పరిధిలోని జంగా రెడ్డిగూడెం మండలంలో 'బీ' కేటగిరి కింద మైసన్న గూడెం, పంగిడిగూడెం, పుట్లగట్లగూడెం, దేవులపల్లి, తిరుమలాపురం, 'సీ'కేటగిరి కింద పేరంపేట, లక్కవరం, చక్రదేవరపల్లి గ్రామాలను గుర్తించారు. కుక్కునూరు మండలంలో 'ఏ' కేటగిరిలో మారేడుబాక, శ్రీధర వేలేరు, బంజరగూడెం, 'సీ' కేటగిరి కింద దాచారం, కొండపల్లి, ఉప్పేరు, చీరవల్లి గ్రామాలను గుర్తించారు. జీలుగుమిల్లి మండలంలో 'ఏ' కేటగిరి కింద ములగలంపల్లి, కామయ్యపాలెం, 'సీ' కేటగిరిలో పి.అంకంపాలెం గ్రామాలను గుర్తించారు. వేలేరుపాడు మండలంలో వసంతవాడ, బండ్లబోరు, యర్రబోరు గ్రామాలను 'ఏ' కేటగిరి కింద, వేలేరుపాడు, కన్నయ్యగుట్ట, రుద్రమకోట గ్రామాలను సీ-కేటగిరి కింద గుర్తించారు. పోలవరం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ కార్యాలయ పరిధిలోని పోలవరం మండలంలో 'ఏ' కేటగిరి కింద ఎల్ఎన్‌డీ పేట, కొమ్ముగూడెం, మెత్తప్పకోట, 'బీ'కేటగిరి కింద కుం కాల, కోయనాగంపాలెం, మన్నుగోపుల, జిల్లెళ్లగూడెం గ్రామాలు, సీ-కేటగిరి కింద పోలవరం, పట్టిసీమ గ్రామాలను గుర్తించారు. కొయ్యలగూడెం మండల పరిధిలో 'బీకేటగిరిలో గంగవరం, రాజవరం, సీ-కేటగిరిలో వేదాంతపురం, కన్నాపురం, ఎంపీడీపేట, గవరవరం, బోడిగూడెం, యర్రంపేట, సరిపల్లి, సీతంపేటలను గుర్తించారు. బుట్టాయిగూడెం మండల పరిధిలో 'ఏ' కేటగిరి కింద ముద్దప్పగూడెం, కొవ్వాడ, బుద్దుల వారిగూడెం, కొల్లాయిగూడెం, టి.కట్టుపల్లి గ్రామాలు, 'బీ'కేటగిరి క్రింద రాజానగరం, యర్రయిగూడెం, లక్ష్మీపురం గ్రామాలు, సీ-కేటగిరి కింద డిప్పకాయల పాడు, కోయ రాజమండ్రి, అంతర్వేదిగూడెం, రావిగూడెం, ముప్పిన వారిగూడెం, రెడ్డిగణపవరం గ్రామాలను గుర్తించారు.

బాల్య వివాహాలతో అనర్థమే

ఆగిరిపల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాల వల్ల అనర్థమేనని నూజివీడు శిశు సంక్షేమ శాఖ సీడీపీవో పి. విజయకుమారి అన్నారు. బుధ వారం అడవినెక్కలం జడ్పీ హైస్కూలులో క్రాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్య వివాహ వ్యతిరేక ప్రచారోద్యమంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. అనంతరం నాటక ప్రదర్శన నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జి. రాజ్యలక్ష్మి, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి రాజే శ్వరి, క్రాఫ్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్. రవిబాబు, హెచ్ఎం వీవీ రమణ, ఏఎన్ఎం జి. సుహాసిని, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రూ.వంద చెల్లిస్తే..

(7వ పేజీ తరువాయి)

చేయాలి. వ్యవసాయ ఆస్తులకు సంబంధించిన అన్ని విభజన పత్రాలకు, రాతపూర్వకంగా మరణించినట్టు చెప్పబడిన పూర్వీకుల యజమానులు లేదా సహ పార్టనర్లను సూచించే పత్రాలకు కూడా వర్తిస్తాయి. జిల్లా వ్యాప్తంగా వారసత్వ ఆస్తులను రిజిస్ట్రేషన్లు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని జిల్లా రిజిస్ట్రార్ కె.శ్రీనివాసరావు తెలిపారు. రైతులకు చాలాకాలంగా ఆస్తుల పంపకం చేసుకోలేని వారికి నామినల్ ఖర్చుతోనే రిజిస్ట్రేషన్లు చేసుకునే మంచి అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

నూజివీడు టౌన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నూజివీడు మండలంలోని సుంకొల్లు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ భద్రు మండల వ్యవసాయాధికారి చెన్నారావు తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరుపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నూజివీడు మండలంలో 3175 ఎకరాల్లో వరి సాగులో ఉన్నదని ఇప్పటి వరకు 2480 ఎకరాలలో కోతల పూర్తి అయ్యాయని, ప్రస్తుతం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 39,980 గోనె సంచులు ఉన్నాయని రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలని, దళారుల వ్యవ లేకుండా రైతులు నేరుగా తమ ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవడం వలన మద్దతు ధర పొందవచ్చని తెలిపారు.





ముదినేపల్లి - భీమవరం ప్రధాన రహదారిలో డ్రెయిన్ నీటి కోతకు గురైన రోడ్డు

ఆదమరిస్తే కాల్వలోకే..

ముదినేపల్లి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి - భీమవరం ప్రధాన రహదారిలో వడాలి గ్రామ సమీపంలో రహదారి అన్నవరం మీడియం డ్రెయిన్ నీటి ప్రవాహంతో కోతకు గురై ప్రమాదకరంగా పరిణమించింది. గత పదేళ్లుగా ఈ రహదారి ఆ ప్రదేశంలో డ్రెయిన్ నీటితో కోతకు గురవుతున్నా ఆర్అండ్‌బీ అధికారులు గానీ, డ్రెయినేజీ అధికారులు గానీ పట్టించుకోవటం లేదు. రోడ్డు మార్జిన్ పూర్తిగా డ్రెయిన్‌లో కలసిపోయి వాహనాల రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. కోతకు గురైన రోడ్డు అండలుగా విరిగిపడిపోతోంది. రహదారి కోతకు గురైన ప్రదేశంలో తరచూ ఆటోలు, ట్రాక్టర్లు బోల్తా పడుతున్నాయి. ఆ ప్రదేశాన్ని పూడ్చించి రహదారికి రక్షణ గోడ నిర్మించాలని పలువురు కోరుతున్నారు.



ఎన్నారై బొట్టు వంశీ చేయూత

చాట్రాయి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని చీపురుగూడెం దళితవాడకు చెందిన నడ్డి సతీష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, బొట్టు విజయ చౌదరి ఫౌండేషన్ తరపున ఎన్నారై బొట్టు వంశీ స్థానిక టీడీపీ నాయకులతో రూ. 10 వేల సాయాన్ని బుధవారం మృతుడి కుటుంబానికి అందజేశారు. విజయ డెయిరీ డైరెక్టర్ బొట్టు రామచంద్రరావు, మాజీ సర్పంచ్ గంటసాల మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

కలిదిండి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): భాస్కరరావుపేట జడ్పీ హైస్కూల్‌కు 2004-05 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ25 వేలు విలువ గల ప్రింటర్‌ను బుధవారం బహూకరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సునీలజ్యోతి మాట్లాడుతూ జడ్పీ హైస్కూల్‌లో మౌలిక వసతుల కల్పనకు పూర్వ విద్యార్థులు ముందుకు రావటం అభినందనీయమన్నారు. సర్పంచ్ గద్దే ఆనంద్ కుమార్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మంతెన సుబ్బరాజు, ఎస్ఎంసీ చైర్మన్ సుధాకర్ పాల్గొన్నారు.

డిసెంబరు 24 నుంచి 30 వరకు ప్రత్యేక రైళ్లు

ఏలూరు క్రైం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి) : క్రిస్మస్, న్యూ ఇయర్ సందర్భంగా ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే రెండు ప్రత్యేక రైళ్లను నడపనుంది. రైల్ నంబర్ 07196 చర్లపల్లి - కాకినాడ టౌన్ (బుధ, గురు) 24 డిసెంబరు నుంచి 30 డిసెంబరు వరకు నడపనుంది. రైల్ నంబర్ 07195 కాకినాడ టౌన్ - చర్లపల్లి (ఆది, బుధ) డిసెంబరు 28 నుంచి డిసెంబరు 31 వరకు నడపనుంది. ఇవి నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ళ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం, టౌన్, తణుకు, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో ఆగనున్నాయి. ఈ రైళ్ళల్లో ఫస్ట్‌క్లాస్ ఏసీ, సెకండ్ క్లాస్ ఏసీ, త్రీ టైర్ ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని తెలిపారు.

పౌష్టికాహారం అందించాలి

మండవల్లి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు చక్కని పౌష్టికాహారం అందించాలని సర్పంచ్ మెండా ఝాన్సీ సురేష్‌బాబు, సీడీపీవో దీప్తి పేర్కొన్నారు. మండవల్లి పంచాయతీ పరిధిలో అంగన్‌వాడీ-1 సెంటరును బుధవారం ఆమె సీడీపీవోతో కలిసి పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని, రికార్డులను పరిశీలించారు. పిల్లల పట్ల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపి ఆట పాటలతో విద్యాబోధన చేయాలని సూచించారు.

ఐఫోన్ గల్లంతు.. డెలివరీ బాయ్‌పై ఫిర్యాదు

ముదినేపల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో బుక్ చేసిన ఐ ఫోన్ డెలివరీ చేయని డెలివరీ బాయ్‌పై బుధవారం కేసు నమోదు అయింది. ముదినేపల్లి పోలీసుల కథనం ప్రకారం ఊటుకూరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ ఏడాది సెప్టెంబరులో రూ. 77 వేల విలువైన యాపిల్ ఐ ఫోన్ - 16ను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేశాడు. ఆ ఫోను అదే నెల 29న సింగరాయపాలెంలోని సెవెన్‌హిల్స్ వండర్ అనే ఫ్లిప్‌కార్ట్ టీమ్ లీడరుగా వ్యవహరిస్తున్న పెడన మండలం కమలాపురం గ్రామానికి చెందిన పోతన రామనాగబాబుకు డెలివరీ నిమిత్తం వచ్చింది. అతని వద్ద డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలం పాశ్చ్యాపురం గ్రామానికి చెందిన బొల్లా రాజేంద్ర ప్రసాద్‌కు టీమ్ లీడరు నాగబాబు డెలివరీ చేసేందుకు అప్పగించాడు. ఆ ఫోనును బుక్ చేసిన వ్యక్తికి అందకపోగా తాను ఊటుకూరు బైక్‌పై వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయిందని తిరిగి వచ్చి రాజేంద్ర ప్రసాద్ టీమ్ లీడరు నాగబాబుకు చెప్పాడు. దీనిపై అప్పటి నుంచి ఇరువురి మధ్య ఏర్పడిన వివాదం పరిష్కారం కాకపోవడంతో రెండు నెలల అనంతరం బుధవారం రాజేంద్ర ప్రసాద్‌పై ముదినేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ఎస్ఐ వీరభద్రరావు దర్యాప్తు చేస్తున్నారు.